




జులై - 1993



వెల: రూ॥ 4-00



అమృత హింది మౌఖిక పరీక్షా కార్యక్రమం

రేఖిక విద్యాయము:

పరీక్ష జరుగు తేదీ	3 అక్టోబర్ 1993

మాధ్యమ విద్యాయము ;

పరీక్ష జరుగు తేదీ	5 డిసెంబర్, 1993

కార్యదర్శి

పరీక్షా కార్యక్రమం

ప్రారమిక, మధ్యమ రాష్ట్రభాష పరీక్షలు జరుగు తేదీ ;	12 సెప్టెంబర్ 1993
ప్రవేశిక, రాష్ట్రభాష విశారద రాష్ట్రభాష ప్రవీణ	11 సెప్టెంబర్ 1993
పరీక్షలు జరుగు తేదీలు	12 సెప్టెంబర్, 1993

కార్యదర్శి

గమనిక

జూలై 9 హిందీ ప్రచార సమాచార్‌లో ప్రాథమిక పరీక్ష ప్రశ్నపత్రము మోడల్ పేపర్ ఇవ్వబడినది. కాని అది 1993, సెప్టెంబర్ పరీక్షల నుండి కాక 1994 ఫిబ్రవరి పరీక్షల నుండి అమలు లోనికి వచ్చును

ప్రధాన కార్యదర్శి

టెలిగ్రామ్: హిందీ సంఘ్

ఫోన్; 36866

472

స్రవం

జులై 1993

సంపాదకులు

శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ

శ్రీ ఈమని దయానంద

శ్రీ అన్నదానం శంకరశాస్త్రి

భారత హిందీ ప్రచార సభ–ఆంధ్ర

ఖైరతాబాద్-హైదరాబాద్-500 004

సంవత్సర చందా

40–00 రూ.

విడిప్రతి

4–00 రూ॥

Recommended for use in all the Public libraries and School Libraries by the Director of public Libraries, Andhra State Madras, Vide proceedings is No. 30/55 dated 6th January-1955

ఈ సంచికలో

సంపాదకీయం

[illegible]

ఆంధ్ర ప్రభుత్వం పలు అకాడమీలను స్థాపించింది. వాటిలో సాహిత్య అకాడమీ నాటక అకాడమీ, లలితకళా అకాడమీ, ఉర్దూ, హిందీ అకాడమీ వంటివి ముఖ్యమైనవి. సాహిత్య నాటక లలితకళా అకాడమీలను ప్రభుత్వం రద్దు చేసింది. కాని ఉర్దూ హిందీ అకాడమీలను మాత్రం రద్దు కాలేదు. అవి పని చేస్తూనే వున్నవి. అయినా హిందీ అకాడమీ పాలకవర్గం మాత్రం చాలా కాలం క్రితమే ఆకాల పూర్తి కాగా రద్దయింది. చాలా కాలం తరువాత మొన్న మొన్ననే హిందీ అకాడమి పాలకవర్గ నియామకం జరిగింది. సభ్యులందరికి స్వాగతం. ఇకనుండి హిందీ అకాడమి ద్విగుణీకృతోత్సాహంతో పని జేయగలదని ఆశించవచ్చును. ఇదివరలో హిందీ అకాడమీ ఉత్తమ సాహిత్య నిర్మాణం జరిపించి. ఉత్తమ గ్రంథాలను తెలుగులో నుండి హిందీలోనికి అనువదింప జేసి మంచి కృషిచేసి వున్నది. చాలా గ్రంథాలు ప్రచురణ అయినవి. అయితే ప్రచురింపబడిన గ్రంథాలు ఎక్కువగా అమ్మకం కాలేదని తెలుస్తున్నది. అందుకు ఎక్కువ కృషి జరగాలి. పుస్తక ప్రచురణ ఎంత ముఖ్యమో వాటి వ్యాప్తి కూడా అంత ముఖ్యమే. క్రొత్త పాలకవర్గం అందుకు తగిన ప్రయత్నం చేయగలదని ఆశించ వచ్చును. ఆంధ్రదేశంలో రెండు ముఖ్యమైన హిందీ ప్రచార సంస్థలు హిందీ భాషా వ్యాప్తికి కృషి జేస్తున్నవి. జనసామాన్యంలో హిందీ వ్యాప్తికి తోడ్పడుతున్నవి. ఆంధ్రదేశంలోని దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలలోనూ హిందీ విభాగాలు ఏర్పడి పని జేస్తున్నవి. అంతేగాక కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలోనూ, బ్యాంకులలోనూ హిందీ కార్యక్రమాలు, హిందీ బోధనా జరుగుతున్నవి. ఎవరికి తోచిన విధంగా వారు తమ తమ పరిధులలో ఉత్సాహంగా పనిచేస్తున్నారు. అయితే అన్ని సంస్థలూ చేస్తున్న పనిని సమన్వయ పరచ వలసిన అవసరం వున్నది. అన్ని కార్య కలాపాలనూ ఒక్క వేదిక మీదకు తెచ్చే ప్రయత్నం అవసరమని వున్నది. ఎవరి పని వారు చేస్తుంటారు. వారికి సహకారం లభించాలి.

అందుకు హిందీ అకాడమీ తోడ్పడితే బాగా వుంటుంది. వారు చేస్తున్న పనినే అకాడమీ గూడా తాను చేయవలసిన అవసరం లేదు. అన్ని విశ్వ విద్యాలయాలకూ, హిందీ ప్రచార సంస్థలకూ అకాడమీలో ప్రాతినిధ్య మివ్వడం గమనించవలసిన విషయం. అది ఎంతో ముదావహం. అందువలన అకాడమీకి ఏ సంస్థతోనూ పోటీ వుండదు. అందరి సహకారంతో నిర్ణయాలు జరగగలవు. ముఖ్యంగా హిందీ అకాడమీ తెలుగు దేశంలో హిందీ రచనా వ్యాసంగానికీ సాహిత్య సృష్టికీ తోడ్పడితే బాగా వుంటుంది. హిందీలో స్వతంత్ర రచనలూ, అనువాదం చేసేవారిని ప్రోత్సహించడం ఎంతైనా అవసరం. ఆ రంగంలో జరగవలసినంత పని ఇంకా జరగడంలేదు. అకాడమీ ఈ విషయాన్ని గుర్తించగలదని విశ్వసిస్తున్నాము. అందరికీ సహకారాన్ని అందిస్తూ అందరి సహకారాన్ని పొందుతూ వివిధ సంస్థల కృషిని సమన్వయపరుస్తూ ఎవరి స్వాతంత్ర్యానికీ భంగం వాటిల్లకుండా ఆంధ్రదేశంలో రాజభాష హిందీ వ్యాప్తికీ, సాహిత్య నిర్మాణానికీ అకాడమీ ఉత్సాహవంతంగా పనిచేయగలదని ఆశిస్తున్నాము. అకాడమీ అధ్యక్షునికీ మిగిలిన పాలకవర్గ సభ్యులందరికీ మా శుభాకాంక్షలు.



'బాపూజీ ఆత్మకథ' వీరకావ్యమా?

చిటిప్రోలు వేంకటరత్నం

'బాపూజీ ఆత్మకథ' తెనుగులెంక తుమ్మల సీతారామమూర్తిగారిచేత రచింపబడిన ప్రశస్త కావ్యం. ఇది కట్టమంచి రామలింగారెడ్డి గారిచేత 'మహాత్ముని ఆస్థానకవి' అని సీతారామమూర్తి గారిని ప్రశంసింపజేసింది. దీన్ని 'వీరకావ్య'మని భావించారు సీతారామమూర్తి సాహితీ వ్యాఖ్యాత అని ప్రఖ్యాతి పొందిన నాగళ్ళ గురుప్రసాదరావుగారు. నాడు 1963వ సం॥ జనవరిలో ఈ విషయమై ఇలా వ్రాశారు. ''స్వాతంత్ర్యావతరణమునకు విరచిత 'బాపూజీ ఆత్మకథ' శేషభాగములతో... మహావీరకావ్యమై వెలసినది.'' ''సీతారామమూర్తి గారు 'బాపూజీ ఆత్మకథ'నభిప్రాయార్థము పంపగా కట్టమంచి రామలింగారెడ్డిగారు దైనవకమున ఈ మహావీరకావ్యమును చదివి మెచ్చుకొనెడి... 1973వ సం॥ సెప్టెంబర్‌లో ఈ విధంగా వ్రాశారు''.... సీతారామమూర్తిగారికి పొగడ్తను సంపాదించి పెట్టిన దాని రేపటి 'బాపూజీ ఆత్మకథ' అను యీ కావ్యము వెలువడిన పిదప కావ్యములలో నెల్ల ఉత్తమమని పట్టి పరిశీలించవమ గణ్యము' మళ్ళీ 198?వ సం॥లో వారే ఇలా ఉగ్గడించారు. ఆత్మకథరూపాన మహాత్ముని కథను గానీ సీతారామమూర్తిగారు బాపూజీయందలి భక్తి విశ్వాసాలతో రచించారు. ఈ రెండు మహావీర కావ్యాల రచనల్లో చిత్తశుద్ధి కొట్టవచ్చినట్లు కనబడుతుంది.

వీరరసం పది విధాలుగా ఉంటుందని అచ్యుతరాయలు చెప్పారు.

''ఉత్సాహ స్థాయి భావస్య వీరో ద్వాదశ
ధాతు సః
యుద్ధ దాన దయాధర్మ సత్య విద్యోత్తమో
బలైః''

అని ప్రారంభించి ఆయన సంప్రదాయంగా సాహిత్య సాదివీరాలెన్నింటినో ప్రస్తావించారు.

ఈ వీరభేదాలలో సత్యధర్మాహింసావీరాలు ప్రస్ఫుటంగా ఈ 'బాపూజీ ఆత్మకథ'లో కనిపిస్తాయి.

14-64/1, రామమందిర్ ఎదురుగా, లక్ష్మీ టాకీస్ రోడ్డు, మిర్యాలగూడ నల్లగొండ జిల్లా.

సత్యపీఠం ఇందులో ప్రధానమైన రసం అని ఊహించడానికి తగిన అవకాశాలన్ని బాపూ రాసి గ్రంథంలో ఏమి రాయదలచుకున్నారో చెప్పుకున్న మాటలు ఫలితాలకు కలిగిస్తాయి.

ఎడపక యేను సూనృతము గుఱించి కడఁగి సల్పిన ప్రయోగంబులె నేఁడు నా

వివరింపఁబూనితి......

గ్రంథం ఉపక్రమణ దశలో పలికిన ఈ మాటలేగాక గ్రంథములోని అనేక సందర్భాలలో సత్యం యొక్క ఔన్నత్యాన్ని గురించి ఆయన చెప్పిన మాటలు కూడ ఈ అభిప్రాయానికి దోహదం కలిగిస్తాయి.

''జనను జగత్తునకు నీతి మూలమనియు నద్దానికి సత్యంబు మొదటి యాదరువనియు నా యుల్లంబున దృఢవిశ్వాసంబు పాదుకొనియె గాన సత్యంబు నాకు వలయు నర్థంబు. దాని గొప్పతనము నా దృష్టిం బుష్టినందు. వెండియు సత్యముం గూర్చి నా కావించు లక్షణంబును విస్తరిల్లెడి.

"సూనృతంబు నొక్క పెను ద్రుమానిం బోలినది దాని నెంత చక్కఁగఁ బెంతు మంత చక్కఁగా ఫలించు. ప్రత్యక్ద్రుమ ఖనిగర్భమ్ము నం జొచ్చిన కొలఁది సేవారత్నములు వడసినన్ని లభించు'' మొదలయిన మాటలు ఈ విధమైనవి.

ఈ మాటలకు తగినట్లు ఆయన ఆచరణలో కూడ సత్యాన్ని అవలంబించటా దనడానికి అసంఖ్యాకమైన ఉదాహరణలు ఈ విపులమైన గ్రంథంలో కనబడతాయి.

బాల్యంలో బాపూ హరిశ్చంద్రుని కథను నాటక రూపంలో చూశాడు. ఆ నాటకం ఆయనపై చెరగిపోని ముద్ర వేసింది.

''నిత్యంబు హరిశ్చంద్ర
స్తుత్యపథం బూని గుణనిధుల్ జయపెట్టన్
సత్యంబు పల్కి జనులా
నృత్యముఁగనరాదె యని మానంబున
నెంతున్''

ఆ యనఘుని గతి సత్యముఁ
బాయక తద్ధర్మమూర్తి భంగి విపత్తుల్
మాయించు టొప్పను నధి
ప్రాయము నన్నావరించె బంధుర మగుచున్

అన్న పద్యాలు ఆ నాటకం ప్రభావం చేత ఆయనలో ఎటువంటి తలపులు జాగృత మయ్యాయో తెలుపుతాయి.

బారిస్టర్ చదువుకోసం బాపూ ఆంగ్లదేశానికి వెళ్ళేటప్పుడు 'త్ర్యంబకరాయ్' మాంసం తినమని సలహా ఇచ్చాడు. ఆతని కిచ్చిన సమాధానం మాంసం తిన నని తల్లి కిచ్చిన బాసను నిలుపుకోవాలన్న బాపూ దృఢ నిశ్చయాన్ని తెలియజేస్తుంది.

''మీ యుపదేశమ్ము నకున్
వేయి నతుల్ గాని యిల్లు విడిచెడి వేళన్
మా యమ్మ చెంత నా మిష
మే యెడ భుజియింపననుచు నిచ్చితి బాసన్

అప్పా! నంజూడు నమలన్
తప్పనిచో సీమ కొక్కదండం బిడి నేఁ
జప్పున నింటికిఁ జేరుదు
నొప్పుకొన న్నాఁటి శపథ ముల్లంఘింపన్''॥

తరువాత కూడ ఈ విధానానికి అనుగుణంగానే బాపూ ప్రవర్తించాడు. ఒక సంస్కర్త మాంసాహారం పరిధిలోనికి గుడ్లు రావని చెప్పగా కొన్నాళ్ళు గుడ్లతో కూడిన ఆహారాన్ని స్వీకరించి

ఆ తరువాత తనచే బాస చేయించిన తల్లి ఆంత ర్యాన్ని బట్టి గుడ్లు కూడ మాంసాహారమే అనే స్పృహ కలిగి గుడ్లను త్యజించాడు.

గుడ్లు మాంసాహార పరిధిలోకి రావన్న ఒక వాద ముంది కాబట్టి తాను బాస మీరినట్లు కాదని ఒక విధంగా సమర్థించుకోవడానికి అవకాశం ఉన్నా బాపూ ఆఅవకాశాన్ని ఉపయోగించుకోలేదు.

'నా మున్ను సల్పిన శపథంబునకు నేడు నూతనార్థ వివరణ మొనర్చుట నీతికి విరుద్ధంబు. గ్రుడ్లుకు బలలంబు లోనివయని మజ్జనని యభి ప్రాయం బగుట నిక్కంబు. కాన నిబ్బాస యందలి పరమార్థంబు నా మదికి గోచరించిన మఱు నిముషంబ యండములం దినుట మాని యాహార పరిశీలనమ్మును సైత మ జ్జగించితిని...' అనే ఆయన మాటలలో 'సత్యాన్ని పాటించడం' గురించిన ఆయన విశిష్టమైన దృష్టి వ్యక్తమౌతుంది. మాటలకు తమ కనుకూలమైన అర్థాలు చెప్పుకునే అవకాశవాద పద్ధతిని' ఆత్మవంచన, జగద్వంచన, దైవవంచన అని దూషించాడు' చివరికి 'బాసను' పాటించడం ఎలాగో ఈ విధంగా తేల్చి చెప్పాడు.

''బాస చేసిన మనుజుఁ డబ్బాస నెవ్వఁ
డాచరింపఁగఁజేసె నయ్యతని యర్థ
మనుసరించుట సంశ్లాఘ్యమైన మార్గ
మని వచింతురు ధర్మజ్ఞులైన బుధులు

రెండర్థంబులకును వీ
లుండిన దుర్బలుని నుడి నొరఁబడఁదగు నీ
రెండు తెఱంగులఁదొలఁగిన
నిఁడున్ జనఁకుపలు పాడినెజీ పొదపడఁగున్

సత్యమునకుం గొల్వు సల్పువాఁడు మొదటి మార్గంబుఁ ద్రొక్కుటయ వాంఛించు నాకఁడు నూతన వ్యాఖ్యానముల కొఱకు సూరి జనమ్ముల నెన్నఁడు నారాధింప నొల్లఁడు ...

ఇలాంటి విశిష్టదృష్టే రౌలట్ చట్టాన్ని ఎదిర్కించడానికై ప్రాణాలు నిలుపుకోవాలన్న కోరికతో మేకపాలు తాగినందుకు బాపూ పరితపించిన ప్రకరణంలో కూడా రుజువౌతుంది.

మారేరాన్‌లో బాపూ అతిసారవ్యాధిచే కలిగిన నీరసం నుండి బయట పడడానికి యత్నించాడు. కస్తూరిబాయి, దలాల (వైద్యుడు) కోర్కి మీద తాను చేసిన క్షీర పరిత్యాగ శపథానికి వ్యతిరేకంగా మేకపాలు తాగడానికి సిద్ధ మయ్యాడు.

'సత్యాశ్చకుఁడిబ్బంగిని
సత్యాగ్రహసంగర ప్రచాంన దీక్షన్
మృత్యువును ద్రోయవలె నని
సత్యమునకు మచ్చుదెచ్చు సాహసమూనెన్

అని తాను చేసిన పని మీద తీర్పు చెప్పు కున్నాడు.

ఇది దోష మనడానికి గల కారణాన్ని ఈ విధంగా వివేచించాడు. '... కావించిన బాస యందలి శబ్దార్థ భావార్థముల నాదరించుటయె సత్య వ్రతంబు నాఁడును–నిపు డేను భావార్థముం ద్రోసివైచితి–నిది సర్వదా మనశ్శల్యమై నన్నుఁ గాజియ పెట్టు చుండెడిని'

'పాలు' అనే పదానికి ఉన్న అర్థం పరిధిలోకి అన్ని జంతువుల పాలూ వస్తాయి కనుక అన్ని జంతువుల పాలను తాగడాన్ని విసర్జించి నపుడే ఆపదం భావార్థాన్ని పాటించి నట్లౌతుంది. ఐతే పాలు తాగనని ప్రతిజ్ఞ చేసినపుడు ఈ విశాలార్థాన్ని కాక ఆవుపాలు, బఱ్ఱెపాలు అనే పరిమితమైన అర్థాన్ని మాత్రమే బాపూ ఉద్దేశించాడు. తాను

స్వీకరించిన పరిమిత అర్థాన్ని మాత్రమే పాటించటం జరిగిందని బాపూ ఇక్కడ వ్యథ చెందుతున్నాడు.

సత్య వ్రతం మీద ఉన్న ఇటువంటి దీక్షమైన అభిలాషే ఆయన వ్యాపారాన్ని కూడ సత్యయుత గా చేయాలని అనేలా చేసింది.

'సూత్రతము జేరమునకుం
బ్రాణము వాణిజ్యమూది బ్రతికెదకి తగునటి
జే పరునకుఁగల పాతఁడు
పూనికమై సత్యసేవ పొనరుపవలయున్,'

ఈ సత్యవ్రతాన్ని పరదేశాలలో ఇంకా దీక్షతో పాటించాలని తెలిపాడు. ఆ పద్యమిది

పరభూముల వర్తించెడి
తరుణంబున సత్యనిష్ఠ తప్పక యున్
బెజలు మిమ్ముఁజూచి భారత
నరశీల వినిశ్చయం బొనర్తురు గానన్

సత్యం మీద ఈ విధమైన ప్రీతిని ప్రదర్శించడమే కాక ప్రతి విషయాన్ని అది మంచిదో కాదో? అని తీర్మానించుకోవడానికి సత్యానికి అనుగుణమా? కాదా? అనే దృష్టిని ఉపయోగించాడు.

నేటాల్ లో భారతీయసభ నొకదానిని ఏర్పాటు చేశాడు. అందులో ఆదాయవ్యయాల లెక్కలను సక్రమంగా నిర్వహించాడు. అలా నిర్వహించక పోవడం ఉచితం కాదన్న విషయాన్ని ఈ విధంగా వక్కాణించాడు. "ఆదాయవ్యయముల నిర్దుష్టముగా జూపలేనివాడు నిష్కళంకముగా సత్యమ్ము మనుప [illegible]"

'సత్య' మనే పరిధిలోకి విస్తృతమైన గుణాలను స్వీకరించడం బాపూ తాత్పర్యంగా ఈ సమ[illegible] భారంగా వదలడం ద్వారా తెలుసుకోవచ్చును

....ఉత్సాహమెప్పుడు నడిచె
నష్ట[illegible] సుర క్తి
కలిగి సాహసంబు[illegible] గావుటించె
[illegible] నసూన్య [illegible] నియమము
కందొక పొలై వెలసె

అన్న మాటలలో ఈ పద్య అర్థమే స్పష్టంగా తెలుస్తుంది. ఇంత స్పష్టంగా కాకపోయినా హృదయాలను అనుభవించడంలో ఔచిత్యాన్ని అనుసరించడమనేది కూడా 'సత్య' మనే దానిని [illegible] ఆచరించినట్లు పరోక్షంగానైనా తెలిపే సందర్భం ఒకటి బాపూ మాటలలో తెలుస్తోంది. బర్ద్వాన్ నుండి రైలులో బయలుదేరి కలకత్తాకి చేరిన తిరువాత బాపూ మూడవ తరగతి పెట్టెలో ప్రయాణం చేశాడు. అతే కస్తూరిబాయి స్నానం [illegible] పెట్టెలో సౌకర్యం లేదు. అప్పుడు ఆయన [illegible] కాలు 'ద్వితీయ శ్రేణి'లో కస్తూరిబాయి స్నానం చేయడానికి తగిన [illegible] నన్నాడు. దానికి బాపూ [illegible] ఉన్నాడు. [illegible] చికిత్స చేశాను." [illegible] నిషత్తు ఘోషించుట గదా!"

సత్యాగ్రహంలో అనేక [illegible] ఇంత [illegible] తెలియజేయడం [illegible] చేసాయి.

సత్య ప్రమాణమను దెలి... ఎలా ... ప్రెమ ... వలా
కోటి జన ... శం ... దు చెప్పబోయేది.

'కుమారి హబ్ హౌసు' '...హాయా... చినమ్ముల'లో ఈ ...పా... ...త్త... ...

ఒకనాడు ...వ్వ సత్ మ
నకు చుటిపాలగుడు పంచు కమ్మెద నికన్
ర...లేశ్వరుండు తోడై
ప్రకటించుత ...ట మేటి ...లు తేవక్

'బాపూజీ ...త్మకథ' ...త్వాపేర ముంచిన్న ఆభి ప్రాయాన్ని కలిగించే ...లాలు ...

...హింసా ...ని కి ... ఉ ... కమైన
విషయా ...వి.

సత్యాన్వేషణ చేయుటకు అహింసే మొదవ సాధనమన్న ఉదరా... ...ష్టం చేశాడు బాపూ.

సత్య ...ఫ...మ్ము సుమ... ...
మొదటి సా... ... ...
మె... ...న్న ...స ...హ...స ...
దం...తవ్వ ...ం...ద్గ...దము.

...భా... ...ంచా... సందర్భ... ...లో కూడ. స... ...కొక ...క్కంబు నేం ...లు ...రొ...డు ...డని ...వి... ...మా... నైపథా... వానిం... ...మ... ...హింసర... ...పబా... ...ని యా ...త్త...ం ...ల్ల ...యు ...ర్ధ... ...నేరని ...డు ... ...పిం... ...త ... ...త్మ ...త్...మ... ... ...అ... అన్నాడు.

సత్యస్వరూ... ...పిన ...షచ ... ...ట్లుగానే అహింసా స్వరూపాన్ని గూర్చిన వివేచన ...ర్...ంపాద ఈ ...లో ...పిస్తుం... ఉదాహరణ. ... నా ... ...కంబగు ...త

వస్తువు. మా... ...స్వ...ం వ... ...త్తోన్న యజ్ఞాలు ...పా... ... ... మనుజ తెల్లంబు ...పింపంబగు ...పు... ...ము... ...వ్వండొక నిముసమేని నిలువంజాలర... ...పు ...గు నెండ గూర్పు... త... ...సు పెట్టి ...ది యిది యను ...ల మెల్లి ప్రొద్దు... ... ...యుండె ... ...యుండె మాని... ... ...స యొనర్...మ ...ట. యెవ్వ...డి హింసనంబు సే... ...మిక ద...టాలు ...డు నెవ్వ...ప్పి ...నం గా...గు నెవ్వండు ...జీవ్ర ...తే నెగ్గ... ... ...హింసకు బూ...నాద... ...తని ...య ...దప్పతి...మ్మగా స...దు...మ ...బుద్ధి వడ్లు...క్క... ...ంపిరి ...వు. ...గా... ఎవ్వండును ...హింస ... ...ర్...దా ...క్తు... ... ...మి నిక్క... యనియు ...క ...హింప ... ...ప్ప...క భావన యిమిడి ...యు...డు నెల్ల ...వు లోకో... ...య...నే నా...డి ... ...మ ...ట్ట ... ...యు ...ట... ...త్మ...నికి ... ...తోపాడ రా...ది నా...ను".

ఈ ...హింస ... ...కరణలో పెట్టాడనడానికి ...గ... ...హారణలు కూడ ... ...గుపిస్తాయి.

ఆఫ్రికాలో ...న్నప్పుడు బాపూ రాజభక్తి ...తో ...ప్రం... ... ...పించాడు. ఆ తరు వాత ...క్టోరియా రాణి వజ్రోత్సవ సందర్భంలో ... ...కోట ... ...భా... ...కాల' విద్యా ర్థు...కు ...డు. ... ఆహింసా ...ష్టి ...ద్దై... ... ...రించాడు ... నాని యహింసా ధర్మ ... ...మ్మ ... ...జ్జ... ... దెస ... ...పెట్టిన ...(ది నా...ప్...తియు ... ...దరమ్ము తొ...గ...

ఆయన అహింసాదృష్టికి దోషం... ...పిం... ... ...యం ఆ గీతంలో ...ంటో ... ...కింది ...ద్యాలు స్ఫుటం చెప్తాయి.

'రాజ ద్వేష్టశ్రీగుణపస
మాజ్జఁబునఁజేష్ట పట్టి యాస్స దు
ర్వ్యాజంబు లెఱఁపు శక్రజుడు
వేజెల్ల మదీయబుద్ధి కింపని వస్యాన్

ఏలికకు దాయలైన వారెల్ల ధూర్తు
లగుదురో దోష మంతయు నగునె వారి?
దీశ్వరుఁడొకండె దాలు కాఁడెట్టి యెడల
నితఁడు దండ్యుఁడు నిర్దోషి యితఁడనంగ

కాశీకాలయానికి వెళ్ళే దారిలో ఒకసారి బాపూ బలికావడానికి సిద్ధపడి ఉన్న ఒక గొర్రె గుంపును చూశాడు. ఆయన హృదయం కలత చెందింది. ఆ సమీపంలోని ఒక సాధువుకు, ఆయనకు నడచిన సంభాషణలో బాపూ అహింసా పరాయణత అర్థమౌతుంది.

ఏ పాప మెఱుఁగని యిన్ని గొఱ్ఱియల
కుత్తుకల్ తఱగుట కూడునా యండి
నతఁడు హింసాకర్మ మది కృత్య మనుచు
నాఁడు వాఁడెవఁడుండు నని మాఱుసెప్పె
నటులైన మీర లీ యజ్ఞం కేల
నీతి సెప్ప రటంచు నేఁ బల్కఁగాఁడ
నీశ్వరాజ్ఞన యొండె యితని నిందు
ధన్యంబు నితడ డొల్లఁడనె జటాలుండు
భగవదారాధన పరతంత్రబుద్ధి
యిట నిల్చినా యని యేతెంచినాఁడ
నిది శరణ్యము పర్ణ్య మిది నాక యని
నెల్ల తావుల నున్నయె నిచ్చగింతు
నీ మూక గొడవ న కేలా ప్రజాళి
యినిరొ గొఱ్ఱెల మంద కీడనె నతఁడు''

అంతేకాక

అక్కటా! దిక్కు లే కల్లాడు చున్న
గొఱియల నీ మహా ఘోరయజ్ఞము

వలనఁ దప్పింప నా ప్రాణ మొసనికి
దెగువయు జిత్తశుద్ధియు వేండి వలయు

నీ త్యాగసంపత్తి కీ పవిత్రతకు
బరికించుచు నంగలార్చు చుండగనె
ఈ బోధిసత్త్వు నాకెడల నోయేమొ

... ధీరజీలో. ఆక్రోశించాడు.

ఒక పని మంచిదో కాదో నిర్ధారించు కోవడానికి ఈ అహింసాదృష్టి కూడ ఆయనకు ఉపయుక్తమైనట్లు ఈ ఉజ్వాలమైన గ్రంథంలో అగుపిస్తుంది

ఆంగ్లేయులకు యుద్ధంలో సహకరించాలని ఆయన నిశ్చయించు కున్నాడు. ఆ సందర్భంలో అహింసా దృక్పథంతో మొదట వివేచన చేశాడు. యుద్ధోన్ముఖులైన వారికి సహకారం చేయడం అహింసావాదికి అనుచితమైన అంశమైనా ఆయనకు కనిపించిన రెండు కర్తవ్యాలలో ఒకటి మాత్రమే ఆయనకు సాధ్యమైందిగా తోచింది. యుద్ధాన్ని ఆపడం ఒకటి యుద్ధానికి సహాయపడడం ఇంకొకటి. ఐతే మొదటిది అసాధ్యమని ఆయన గ్రహించాడు. రెండవదే యిదమిత్థంగా కనబడింది. అటువంటి పరిస్థితులలో తాను యుద్ధంలో సహాయపడడానికి నిరయించుకొనిన కారణాన్ని ఈ క్రింది మా టలు ప్రస్పుటపరుస్తాయి.

ఈ దొరలెంచ జెండాపైద నుండియు దీనిపొత్తు గంటయును నశ్యమయని తలంతునేని హింసాజనకంబగు సమరంబు సేయంగాదని తెగంబడి సెప్పినా వఱకవమ్మైన తటి పత్యాగ్రహధర్మంబు నధిగమించి శాసనధిక్కారంబు నెఱపి చెఱసాలకేన్వైదకు బొప్పనొండేని పెనకువల బాలువడచి తత్కాల లంబు నేరం జను మనకు గయ్యంబు నాపు బల్మి లేమి తెల్లంబ—కొనఁ దొడగుటయ కర్తవ్యమని

ఆ యుద్ధంలోని హింసాకాండ్యం తనకు సోకుతుందన్న విషయం ఆయనకు తెలుసు.

''ఏ నిష్ప్రదాంగ్లభూమి వసియించి తద్గర్వ
సైనికారి పత్
ప్రాణము నేలుచుండ నిరపాయ సుఖ స్థితి
నందు మానిసిన్
గాన(బటాల మయ్యెడి జగత్ ప్రళయంబు
ఘటించి హింసకుం
దానకమైన నా(డు నను(దార్కొను(దత్కలు
షం బఖార్యమై

''అగ్నిగోళము ప్రేల్చి హంపీరునెడ వాని
సుకములందించు సేవకుని పట్ల
గానంతయేని వింగడ మహింసకు లేమి
నిక్క మక్కటి యంబు నుక్కడంచి

ప్రజల పీకలు తలల్ బద్దలుగావించి
పల్లియలం దోచు జంపెపోటు
దొంగలకును వారికింగమచ్చుమునిలిచ్చి
వారి మూటలుమోసి వారి పుండ్లు

కడుగు మూ(కకు భేదంబుకల్లః యగుట
దుకమున చెప్పదిన్న జోదుల సపర్య
కియ్యకోల్ చూపు ననువంటి కేలతవ్వు(
గదనహింసా సముద్భవత్కల్మషంబు''

అహింసారాధకుడు చేయదగిన చికిత్స ఈ పద్యాలలో అగుపిస్తుంది. పైచెప్పిన స్పృహ ఉన్నట్లు కూడ ఇందులో స్పష్టపడుతుంది.

చంపారన్‌లో ఆయన చేసిన కార్యకలాపాల మౌలిక లక్షణాన్ని ఈ విధంగా వక్కాణించాడు.
చంపారణ్య పరిశీలనంబు నాకహింసా సత్యసం
ప్రయోగంబు

అంతేకాక హిందూముస్లింలకు ఐక్యాన్ని కూర్చే ప్రయత్నాలను ప్రస్తావిస్తూ ఈ విధంగా అన్నాడు. ''హిందూముస్లిముల కైక్యముంగూర్చ శక్తి నాయహింస కగ్గి పరీక్ష తప్పనిదనియు సత్యార్థ్యాహం దీ ప్రయోగములకు వలసినంత యవకాశముంజూనగింపు నాశ్రితకాయంద సమ్మితి నా విశ్వాస మప్పగించేనట్లు దదు భగవానుడనుక్షణ రావిడి నాపాదించుచున్నను నా ప్రయోగ ములిల్లి సాగుచున్నయవి.

అహింసాదృక్పథంతో తన కార్యకలాపాలను సంస్కరించుకోవడమే కాక ఆయన అహింసా దృక్పథం కేవలం కల్పించుకున్నది కాక అయనకే తెలియక ఆయన స్వభావంలోనే అంతర్లీనమై యున్న ఒక అంశమని ఈ మహోత్తమ గ్రంథంలో నిరూపిత మౌతుంది

ఆసియా శాఖాధికారుల ఆగడాలను బాపూ కోర్టు కీడ్చి వారి బతుకులను బయట పెట్టాడు. ఆయనకు కోర్టులో విజయం రాకున్నా ఆ అధికారుల ఉద్యోగాలు ఊడిపోయాయి. వారు 'జోహన్స్‌బర్గు పురపాలక సంఘ కార్యాలయము'లో ఉద్యోగాలకై ప్రయత్నించి బాపూ అంగీకారం లేక పోవడంతో వైఫల్యం పొందారు. వారి మిత్రుడి ద్వారా ఆపదలను తెలుసుకుని ఆయన తానే ఉద్యోగాలు వచ్చేటట్లు చేశాడు. ఈ విషయాన్ని తెలియజేసే సమయంలో రచితమైన ఈ పద్యం పైవిషయానికి సాక్షీభూతమై నిలుస్తుంది.

ఎంత యెదిరించిన(గటుత్వ మెంత చూపి
యెంత యల్లరి చేసిన నేమి నన్ను(
గ్రొత్తశాఖయు(నీయమ్మ తరిసి మెచ్చె
నెఱు(గ నాపీశ నాతత్వ మిట్టి దనుచు'

ఆ కోవ లో [illegible] ప్రకారం ఉద్యమించే సహితం [illegible] అది ధర్మానికే ప్రధానమైన [illegible] సత్ప్రవర్తించి వర్తిం చాడు.

అది సత్యా[illegible]సంగన్
మొదలిడి వెలుగె [illegible] మోహనమూర్తిన్
బొంకలేక నా[illegible] వరమున [illegible]
[illegible]గా [illegible] కొంటిన్

ఈ ఉదాహరణాలలో [illegible] ఈ గ్రంథంలో ఉన్న దన్న అభిప్రాయానికి ఆలం బనం దొరుకుతుంది

ఇక ధర్మవీరానికి సంబంధించి [illegible] పద్యం.

'ఆరోగ్య [illegible] [illegible] ప్రశస్తి [illegible]ని తెలియజేస్తూ ఇలా చెప్పాడు.

...[illegible] యేవద్ధర్మ
శ్రీరాజిత [illegible] పెరుగుట నెల్లిన్
ఉన్నది సత్యాగ్రహము
[illegible] తగిన ధర్మ[illegible]మార్గంబులు పె
[illegible] .

....సత్యాగ్రహంబు [illegible] ధర్మ[illegible]మంబు...'
[illegible] కూడా ఈ గ్రంథంలోని కావ్య కలాపాలతో ధర్మ[illegible] ఒక ప్రముఖమైన [illegible] కాంత ఉన్న [illegible] సూచిస్తాయి

[illegible] అసత్యాగ్రహమనే [illegible] చేత ప్రభావితుడై బాపూ [illegible] చేసిన బీమాను ఉప[illegible] [illegible]. ఇక [illegible] స[illegible] [illegible] బాపోస్తారా [illegible] [illegible] ఎత్తారు. [illegible] కాయన దూషణ [illegible] ప్రయత్నం [illegible]. ఐతే తుద[illegible] బాపూ [illegible] [illegible]

[illegible] పోయిన [illegible] బాపూ [illegible] స్పష్ట మౌతుంది.

[illegible] పట్టు [illegible] మా
[illegible] నది మే[illegible]
[illegible] [illegible] [illegible]లో
[illegible] పాట

ఈ [illegible] బాపూలోని ధర్మ[illegible]మైన [illegible] ద్వారా తెలిపే పద్యం ఇది. ఈ పద్యంలో సాక్షాత్తూ 'ధర్మవీర' మనే శబ్దమే ప్రయోగించబడింది.

[illegible]రత్నమునకుం
[illegible] సాత్త్వ[illegible] [illegible]యు [illegible]
[illegible]
[illegible] సమ్మోధిత ధర్మ[illegible] [illegible]

ఆనిర్వాహాబాధికారుల [illegible]
[illegible] ప్రతికార్యత కలిగించి [illegible]లో ప్రభుత్వం [illegible] [illegible]సున్న [illegible] వారు బాపూను [illegible] అధికారులు నెది రించడానికి [illegible] సంబంధిం చిన [illegible]

[illegible] బాపూ [illegible]వం పట్టారు. [illegible] ఎదుర్కొ [illegible] ఇచ్చారు. బాపూ [illegible] ఆదిప్రతి [illegible]. ఐతే ఆ [illegible] అయనను చూడా[illegible] [illegible] కూడా జరిగింది. [illegible] ఆపు[illegible] [illegible] ప్రతిజ్ఞను. [illegible] మీదున్న [illegible] సంఘర్షణ [illegible]గా [illegible] ధర్మమే ఆయన[illegible] దారి చూపింది. ఆయన [illegible] సాగింది... కాష్టటం జేసి

నేఁడు నా కృష్ణ మెచ్చుచు శోకమున్
కూర్చి నెంచక నన్నిట్టి పదవున నాంతరంగము బొంద
నీ కట్టడ మెంత పట్టు సడలింపఁ జొప్పు? నని
తెల్పుచుఁ డెప్పుడు పట్టి ధర్మపుఁ గొన్న వాడల్ల
కుంటి యింతసుఁ గాపుకోఁదగిన నెపంబు లెల్ల
నాకు వచ్చె మా డవ యము ననియు నిర్ణయించు
కొంటినే దుర్గంబు నాల్గమికి ధర్మంబు
హేతువు జనుల విశ్వేషములుగా నడచు నా కర్మ
గాని మట్టిమ్మ నా కెనుము గోప్పకు నా
హృదయము హెచ్చకనెఱుంగదు నడియుంగాక
పలుకుచుఁ డట్టి లును నా నిర్వహణంబు కాఁదగ
దని విశ్వసించితి''

చివరికి గోఖలేకు

ఇది మట్టికన్నదో మృ
త్యువు తప్పక యుండు. దేని యొకఁ డసిం
గన్పగించె జెర్చెద వాఁడికి
దన్ను మగు కట్టి ప్రాణం కగునా!''

అని జవాబు చెప్పాడు.

దర్బనులో ప్లేగు వ్యాధికి సంబంధించిన ఒకరో బాపూ ప్రయోజనకరమైన ఆంగ్లేయుల ప్రతికూలత ఎదురైంది. ఆ రెండు ఒకరితో బాపూ ప్రజలను ఆ విధంగా చేయిస్తానని సంశయంతో ఆంగ్లేయులు ప్రమాణికులను పెట్టినారు ధర్మబద్ధమైనదని గనుక ఏది ఏమైనా పట్టుదలతో పాదం పెట్టడానికి నిశ్చయించుకున్నాడు.

''క్రోధమున ప్రకటించైనన్
ఒక్కమారు తెగిపడిన దంతము సోకునే
నాడు

పక్కన వర్ణమే తీరం
చెప్పినది ధర్మబద్ధమే యౌనుజాండి''

ప్రమాణికతతో చెప్పిన ఈ మాటలలో ఆయన కావ్యకళాపాలనో ప్రకటించిన ధార్మికస్పృహ స్పష్టమౌతుంది.

ఒకప్పుడు కుమారుడు మణిలాల్ ఒకసారి సన్నిపాత జ్వరంతో మంచం పట్టాడు. కోడిగుడ్ల రసం, 'కుక్కుటరసం' కూడా ఇవ్వాలని పార్సీ వైద్యుడు సూచన చేశాడు. మాంసాహారానికి ఒప్పుకోలేదు బాపూజీ! ప్రాణాపాయ పరిస్థితిలో కుమారుడున్నప్పటికీ బాపూజీ తానే వైద్యమే ప్రయోగించాడు గాని తన కనిష్ఠమైన మాంసాహారాన్ని ఉపయోగించలేదు.

'నా నమ్మిన ధర్మము నా
కైనను నా బిడ్డకైన వారికి నైనన్
ప్రాణోత్క్రమణమునందును
మానం దగునంచు దెలుప మాంసాదికముల్'

అని పార్సీ వైద్యునికి చెప్పాడు.

అసలీ సంఘటనలో తన పరిస్థితి 'ధర్మ సంకటం' గా తెలిసి మైందిగా దర్శించాడు

''ఆనాక మణిపుత్రక సంతాపవ్యక్తిగాం
జబ్బు పంచి రామశబ్దజపము
జంకుమాల్చి ధర్మసంకటాధీను న
న్నాదరించు దేవ! మనుమ యంచు''

ఆ సమయంలో అతిసార వ్యాధితో ప్రాణాంతక పరిస్థితికి వెళ్ళి చివరికి వ్యాధివిముక్తుడై చిరసంతోషిస్తున్నప్పుడు సన్నిహితులందరూ కోడిగుడ్లు భుజించమని చెప్పినా ఆయన దానిని తిరస్కరించిన అంశాన్ని చెప్తూకూడా ఈ ధార్మికస్ఫూర్తినే బయల్పరుస్తారు.

ఇంత దేహసంపద బెలుకనేమి మున్ను
పట్టు వదలైతి నేఁడు బాపూజీపాదు

ధర్మనిష్ఠఁ బరీక్షింపఁ దలఁచి వచ్చి
వచ్చిన యలక్ష్యయోగమ్ము వరఁబొసంగె''

అని అన్నాడు.

'ధర్మవీర'మనేది ఈ గ్రంథంలో ఉన్నదనడానికి నిదర్శనాలుగా ఇవి ఉపకరిస్తాయి. అంతేకాక కొన్ని ప్రకరణాల శీర్షికలుకూడ ఈ అభిప్రాయాన్ని పాఠకులకు కలిగిస్తాయి. 'ధర్మనిరీక్షణము' 'ధర్మసంకటము' 'ధర్మసందేహము' రౌలటుచట్టము నాధర్మసంకటము అనేవి అటువంటివి.

ఐతే 'ధర్మ' మనే శబ్దం పలు పర్యాయాలు 'మతం' అనే అర్థంలో వాడబడడం ఈ విస్తృతమైన గ్రంథంలో కనిపిస్తుంది. ఉదా :

'అప్పుడు నాశేముష్షికి నందినంత వట్టు
కొఱచి చూచితి హిందూ మతమ్ము తెలుగు
నితర సిద్ధాంతములసైత మించుకంత
చదువఁగంటిని ధర్మజిజ్ఞాస పెరిగి'

'మాకుటుంబము వైష్ణవ ధర్మములోని దయ్యు శైవమును సైత మాదరించుఁగాన నీ శ్రావణంబునం దేను నక్తములకుం గడంగితి— నది సత్యాగ్రహంబు సాగుచున్న కాలము గానఁ జేఱ కేగిన వారి సంసారములు పెక్కు లాశ్రమము నందుండె— నందు నానామతంబుల వారుం గలరు-స్వధర్మారాధన సేయుచుం బరధర్మారాధకులఁ దోడ్పడ వలయునన్న యాశ్రమనియమ మొకండు గలదు'

'న్యాయ' మనే అర్థంలో కూడా కొన్నిచోట్ల ప్రయుక్తమైంది ఉదా :

తెల్లవారఁ బటేల్ దీర్పరు లౌట వా
దాంగిలేయు దోషి నాదరింప
కచ్చధర్మదాసుకై తీర్పు సెప్పుట
హాసఁగ దన్న బుద్ధి పెట్టినాఁడ'

ఇవి ఈ 'బాపూజీ ఆత్మకథ'లో సత్య ధర్మాహింసావీరాలున్నాయని తెలిపే విషయాలలో కొన్ని. ఈ సందర్భంలో గురుప్రసాదరావు గారు పలికిన ఈ మాటలు గుర్తింపదగినవి' సీతారామమూర్తిగారి కావ్య ప్రపంచమును సింహావలోకనము చేసినచో నట దయావీరము, ధర్మవీరము. సత్యవీరము త్యాగవీరము అహింసావీరము స్వాతంత్ర్యవీరము. మానవవీరము సాక్షాత్కరించును. దీనిని బట్టి సీతారామమూర్తిగా రచ్యుతరాయల గ్రంథమును ముందుంచుకొని కవిత్వ మల్లినారని నా యభిప్రాయము గాదు వారి కావ్యావళిని సమీక్షింపగా నా యెఱుక కందిన సత్యమిది.'



శ్రీ వేదం వేంకటరాయ శాస్త్రిగారి సాహిత్య జీవితం

—డాక్టర్ ఉడాలి నరసింహశాస్త్రి

ఆది కళా ప్రపూర్ణులు శ్రీ వేదం వెంకట రాయ శాస్త్రి గారు 1853 డిసెంబరు 21వ తేదీన జన్మించారు. వీరి తండ్రి తాతలు నెల్లూరు జిల్లా కావలి తాలుకా ఇసుకపల్లి సమీపమున మల్లయపాలెం అను గ్రామమును అగ్రహారముగా పొంది వేదశాస్త్రములందు నిష్ణాతులైన వేదంవారు అను పౌరుష నామధేయమును బడసినారు. వీరి తండ్రి గారు వెంకటరమణ శాస్త్రి గారు మద్రాస్, కాకినాడ, విశాఖపట్టణం ప్రాంతాలలోని పాఠశాలలో భాషా పండితులుగా, ప్రధానోపాధ్యాయులుగా పని జేశారు. శాస్త్రి గారు ఏ గురువు వద్దను విద్యాభ్యాసం చేయలేదు. తండ్రిగారి వద్ద నేర్చింది. స్వోపపాండిత్యమే. బండార్కర్ సంస్కృత గ్రంధాలు చదివి స్వయంగా సంస్కృతంలో జ్ఞానం సంపాదించారు. అలంకార, వ్యాకరణ గ్రంధాలు చదివి లక్షణజ్ఞానం ఆర్జించుకున్నారు. తెలుగులో వారు చదివిన మొదటి గ్రంథం మను చరిత్ర దాన్ని కూలంకషంగా చదివి కవిత్వం అంటే ఏమిటో తెలుసుకున్నారు. తరువాత కవి త్రయ భారతం, కొన్ని ప్రబంధాలు చదివి గ్రంధ రచన చేయబూనారు. తండ్రి గారు ఉద్యోగరీత్యా గోదావరి, విశాఖపట్టణం జిల్లాలలో స్థిరపడటం వల్ల శాస్త్రి గారి బాల్య జీవితం అక్కడే జరిగింది. 1869లో మెట్రిక్యులేషన్, 1875లో ఎఫ్. ఎ పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు. శాస్త్రి గారు కూడా కొంతకాలం ఆ ప్రాంతాలలో రెవెన్యూ గుమాస్తా గాను, ప్రధానోపాధ్యాయులుగాను పనిజేశారు. విద్యాబోధనలో అపరచండ మార్తాండులు. విద్యార్థులకు వారంటే సింహస్వప్నం. శాస్త్రిగారికి 17 సంవత్సరములకు వివాహ మయినది తరువాత వారు బి.ఎ. చదవడానికి మద్రాసు వచ్చారు. కాని బి.ఏ. పూర్తి చేయలేదు. మద్రాసులో ఆంగ్లవర్నాక్యులర్ స్కూలులో ప్రధానోపాధ్యాయులుగా పనిజేశారు. 1886లో వారికి కుమారుడు జన్మించాడు. ఆ సంవత్సరం వారు మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో సంస్కృతో పాధ్యాయులుగా చేరారు. 25 సంవత్సరములు ఈ విద్యాసంస్థలో పనిజేశారు.

నాటిరోజులు పూర్తిగా బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలనలో వుండేవి. పాశ్చాత్య నాగరికతా ప్రభావం వల్ల వేష, భాషలలో పూర్తిగా మార్పు ఏర్పడింది. మన సంస్కృతి, సంస్కృతములను అభ్యసించేవారు. గాని, బోధించే పండితులుగానీ లేరు. సంస్కృత గ్రంధాలకు టీకలు కూడా లేవు, అదీగాక మన సంస్కృతం జర్మన్, ఇంగ్లండు

లెక్చరర్, వేద సంస్కృత పాఠశాల, నెల్లూరు.

దేశానికి సేవ చేయడం మనకున్న కర్తవ్యంగా ఉండేది. ఆ సమయంలో శాస్త్రిగారు సంస్కృతము రాని వారు కూడా సులభంగా తెలుసుకొను సహాయంతో అందించిన విధానాలు. తెలుగుపాఠకులకు సంస్కృత కావ్యాలు తెలుగు టీకా తాత్పర్యాలు, సంస్కృత గద్య నాటకాలకు తెలుగు అనువాదాలు, సంస్కృత ఆంధ్ర వ్యాకరణ సంబంధ గ్రంథాలకు తెలుగు వివరణలు, తెలుగు ప్రబంధములకు తెలుగు వ్యాఖ్యానములు తెలుగులో స్వతంత్ర నాటకములు వ్రాయుటలోనే వారి అసాధారణ ప్రజ్ఞ ఉండేది. శాస్త్రిగారు తెచ్చిన ఈ సాహిత్య సంపద చదువరులకు మహోపకారకమైంది. ఇంత కొందరిని కవిగా, పండితులుగా, అనువక్తగా, వక్తగా, వ్యాఖ్యాతగా, విమర్శకునిగా, ఉపాధ్యాయునిగా చూస్తాం. కాని పై గుణాలన్నీ ఒకే వ్యక్తియందు రాశీభూతమగుట ఒక్క వెంకటరాయశాస్త్రి గారియందు తప్ప మరెవ్వరిలో చూడలేము.

వేదం వెంకటరాయశాస్త్రిగారు పాశ్చాత్య విజ్ఞానోదయం అలవాటు చేసినవారు. కనుక సమగ్ర పరిశీలనం, సమస్త గ్రంథ పరిశోధన వారికి సహజాతములైనవి. చెళ్లపిళ్ల వారు అన్నట్లు వేదము వారిచే ప్రారంభించిన ఆధునిక విమర్శ అన్నట్టు పెద్దదు. నెల్లూరు కందుకూరి సంపూర్ణంగా 'దేశక్షేమమునకు భాషా క్షేమమే ప్రధానం' అని వారి సిద్ధాంతం. వారు ఆంగ్లమునందు కూడా తగినంత జ్ఞానం కలవారు. వారు షేక్స్పియర్ నాటకాలను క్షుణ్ణంగా చదువుకొన్నారు. ఆ నాటకాలను ఆంధ్రీకరించాలన్న ప్రయత్నం చేశారు. అది ఎందుకో జరుగలేదు. నెల్లూరు జిల్లా రెడ్డి ప్రముఖులు మరియు రేబాల పట్టాభిరామిరెడ్డి, బెజ్జిపురం గోపాలరెడ్డి వెంకటరామి

నిరాడంబర ప్రభువులు వీరి సౌకర్యాలు ఎన్నెన్నో కీర్తి సహకార సంపదను పెంచి పోషించాడు. నిజ జీవిత పరమార్థమే సాహిత్యసేవగా భావించి 1910లో తన విద్యాశాలకు రాజీనామా చేశారు. 1961లో సూర్యరాయాంధ్ర నిఘంటువునకు ముఖ్య సంపాదకులుగా నియమింపబడి రెండు సంవత్సరాలు పనిచేశారు. 1920లో మహామహోపాధ్యాయ, 1922లో వ్యాకరణాలంకార భాగవతాదుల సర్వతంత్ర స్వతంత్ర విద్యాదాన వ్రతమహోదధి, 1927లో ఆంధ్ర యూనివర్సిటీ నూతన కళాప్రపూర్ణ బిరుదము, నెల్లూరు వర్ధమాన సమాజంవారు ఇచ్చిన మల్లినాథ బిరుదము నందినాడు.

వారు తమ గ్రంథాలను ముద్రించడానికి జ్యోతిష్మతీ ముద్రాక్షరశాలను స్థాపించారు. నెల్లూరు కొత్తదైన ముద్రికా పద్ధతులలో ఆంగ్ల పద్ధతులననుసరించుచూ పదముల విడదీయుట, కామాలు, సెమీకోలన్లు వుంచుటలో వారి ప్రతిభ చూపేవారు. ఒక పండితుడు ముద్రణాలయం పెట్టి ఇంత లౌకిక వ్యాపారం చేయుట తెలుసుకొనుట గొప్ప విషయము. సర్ కట్టమంచి రామలింగారెడ్డి గారు, చెళ్లపిళ్ల వారు, వంగోలు వెంకటరంగయ్య గారు, మల్లాది సూర్యనారాయణ శాస్త్రి గారు మొదలగువారు వారి శిష్యవర్గములో ఉన్నారు. సంస్కృత విషయము పేరెన్నికగన్న, భాషా సంస్కృత విషయములో గిడుగు రామమూర్తి గారిని ఎదురొడ్డి నిలిచినవారు శాస్త్రిగారు. 1914లో జర్మని నౌక ఎమ్డన్ మద్రాసు రేవుపై బాంబు వేయగా మద్రాసు నగరం గడగడలాడిపోయింది, అప్పుడు శాస్త్రిగారు తన ప్రెస్సుతో సహా మకాం నెల్లూరుకు మార్చినారు. 1915లో నిఘంటు ఉద్యోగ కారణముగా తిరిగి మద్రాసులో స్థిర

పడ్డాడు. తరువాత 1922లో నెల్లూరులో కాపురము పెట్టి తరువాత 1925లో మద్రాసులో చేరినారు.

శాస్త్రిగారి శిష్యాగ్రేసరులలో గునుపాటి యానాదిరెడ్డి గారు ముఖ్యులు. 'మణి ప్రవాళం' [illegible] అన్నట్లు సాగింది ఈ గురుశిష్యుల బంధం. శాస్త్రిగారి భాషాదర్శకు కుబేరుల వంటి వారు యానాదిరెడ్డిగారు. దాదాపు 30 సంవత్సరములు శాస్త్రిగారి కుటుంబ పోషణకు ధన, ధాన్య వస్తు సంభారాలను సమకూర్చిన వారు. గ్రంథముద్రణకై ఆర్థిక సహాయం చేసినవారు. చివరి రోజులలో శాస్త్రిగారిని ఋణముక్తుని గావించిన మహనీయులు. శాస్త్రిగారి కైంకర్యానికి చెప్పదగ్గ [illegible] అన్నట్టు ధ్వనించింది. వీరెరువురి జీవితం. వివిధ సాహిత్య ప్రక్రియలకు నెలవైన శాస్త్రిగారి సాహిత్యం కుసుమ సౌరభాల గుబాళింపును చవి చూద్దాం.

1. విమర్శనా సాహిత్యం

1880 నుండి శాస్త్రిగారి జీవితంలో ఒక నూతన ప్రకరణం ప్రారంభమైంది. వీరి విమర్శనా సాహిత్యరచన వితంతు వివాహ వాదంతో ప్రారంభమైంది. వితంతు వివాహము శాస్త్రసమ్మతము అని చెప్పే సంఘ సంస్కర్తలగు వీరేశలింగం పంతులు మున్నగువారు వాదాలు చేయుచుండిరి వాటిని ఖండిస్తూ విధవా వివాహము శాస్త్రసమ్మతము కాదని "స్త్రీ పునర్వివాహ దుర్వాద నిర్వాపణ" మనే విమర్శ గ్రంథాన్ని ధర్మశాస్త్ర ప్రమాణము తో 1883లో ప్రకటించారు. "నద్వితీయశ్చ సాధ్వీనాం క్వచిత్ భర్తోప దిశ్యతే' అని శాస్త్రంలో విధవా వివాహ నిషేధ ప్రమాణాన్ని వారు పేర్కొన్నారు. కాని ఈ వాక్యానికి అనేకులు అనేక అర్థాలు చెప్పుకున్నారు. శాస్త్రిగారు దీనిపై మద్రాసులో హిందూ మహాసభలో పెద్ద [illegible] చేసియున్నారు.

విమర్శ సాహిత్యంలో శాస్త్రిగారు అందెవేసినచేయి. వారి శాకుంతలాంధ్రీకరణ మనే 6 భాగాల విమర్శ గ్రంథాలు [illegible] దుష్ట ప్రయోగాలను ఖండించినవి. ఈ [illegible]లో అనంతాచార్యుల పరిష్కరించిన [illegible] ప్రసన్న రాఘవ నాటక విమర్శ. పాండురంగ మాహాత్మ్య, కాళహస్తి మాహాత్మ్యములలోని [illegible] విమర్శ, ఆంధ్ర వ్యాకరణ సర్వస్వ [illegible] దోషముల సర్వంకష విమర్శ [illegible]. [illegible] 'మోదానుకూలము' [illegible] మేఘ సందేశములోని ప్రతి శ్లోకం [illegible] ఒకటేనని ఈ రెండింటికి అర్థము [illegible] అర్థము చెప్పుచూ మోదానుకూలము [illegible] గ్రంథ [illegible] రచించినారు. శాస్త్రిగారి భారతా [illegible] అనే గ్రంథం [illegible] సంప్రదాయాల [illegible] వైషమ్యాలను తెలియజేసింది. [illegible] శాస్త్రిగారు రచించిన కాళిదాస [illegible] కొన్ని [illegible] విమర్శించిన [illegible] వ్యాఖ్యానము [illegible] లోని '[illegible]' [illegible] వచ్చినది [illegible] శాకుంతలం [illegible] గ్రంథ విమర్శ. ప్రకాశ [illegible] అనే గ్రంథంలో కొన్ని తెలుగు ప్రబంధాల ప్రయోగాలపై విమర్శ చేస్తూ అందులో పారిజాతాపహరణ [illegible]లో '[illegible]' అనే పద్యం లోని '[illegible].' అనే ప్రయోగం దోషమని [illegible] అని సవరించి 'అజాజిన్' శబ్దానికి [illegible] చేస్తూ [illegible]లి

మొక్కలలి పెద్దనై ముగ్గురుం అనే ఆరాన్ని స్పష్టము చేశారు

2. వచన సాహిత్యం

“గద్యం కవీనాం నికషం వదన్తి” అన్నట్టు శాస్త్రిగారు 8 విధాలైన గద్య విశేషాలను తమ వచన రచనలో ఉపయోగించారు. కథా వాఙ్మయంలో విరాజిల్లే ఈ వచన రీతి స్వతంత్ర రచనలలె సరళంగా సాగింది. సోమదేవ పండితుని కథా సరిత్సాగరాన్ని శాస్త్రిగారు మూలం చదువుచుండగా వెంటనే తెలుగులో వడిగా వ్రాసి తర్జుమా చేసేవారట. సుందర పదజాలంతో, పొసంధులతో కూడిన ఈ వచన సాహిత్యం నూతన శైలికి మార్గదర్శకమైనది. పంచ రాజనీతి. లౌకికనీతి సారం విశదీకృతం. స్కాట్లు ఫీల్డింగ్ రైనాల్డ్సు, మొదలైన వారి నవలలు కూడా ఇంత చమత్కారంగా వుండవు. రామలింగని గణఘుపకము కాంచనచరిత్రలు, మహాలింగ ప్రపంచరీతి ప్రయోగాలు ఇందు సరస మనోరంజకములై యున్నవి. పంచ వింశతి కథలు, విక్రమార్కుని అద్భుతకథలు భోజ, కాళిదాస కథలు మొదలైనవి కూడ శాస్త్రిగారి సరసవచన రచనా శైలికి అద్దం పడుతున్నాయి. కథా వాఙ్మయంలో విశిష్ట స్థానమును అలంకరించిన హితోపదేశ దశకుమార చరిత్రలను పాఠక సౌలభ్యం చేశారు. కథావాఙ్మయంలో నేటి భారతీయ నాగరికత, జాతీయత, నైతికత ఉదాహరించారు.

3. నాటక సాహిత్యం

వారికాలంలో నాటక సాహిత్యం కొరవడి నందున వారి దృష్టి ఈ ప్రక్రియపై కొంచెం ఎక్కువ మోజుచూపింది. మూల భావం చెడకుండా సంస్కృతంలో 7 నాటకములు అనువదించారు. 3 నాటక ములు స్వతంత్రంగా వ్రాశారు. ఉత్తరరామచరిత్ర మాళవికాగ్నిమిత్రం, విక్రమోర్వశీయం, ప్రియదర్శిక శాకుంతలం, నాగానంద రత్నావళులనే నాటకాలు అనువదించారు. అనువాద నాటకాలలో అంకాలను పాశ్చాత్య నాటక సంప్రదాయానుగుణంగా స్థలముల వారీగా విభాగించారు. వీరి నాటకాను వాద పద్ధతి శ్రీనాథ అనుసరించిన పద్ధతిని పోలినది. వీరి అనువాదములు వ్యాఖ్యాన ప్రాయములు. ఉత్తర రామచరిత్రలో వియోగ పద్యమునకు మరియు శ్లోకమును శాస్త్రిగారు అనువాద ములో “వియోగమే” అను పద్యము ఎవర సమర్పించిరి. వియోగమే వచ్చెనని అని అర్థము నిచ్చుచూ సీతారాముల భావి వియోగమును సూచించినట్లు ఈ అనువదించుటలో శాస్త్రిగారు మెలకువలను చూపి అనువాదములకు వన్నె చేకూర్చారు.

వారి స్వతంత్ర నాటకాలలో ... రుపొందింపబడిన ఉష, బొబ్బిలి నాటకాలు రసికుల ఆనంద సాగరంలో ఉర్రూతలూగించాయి. విలావతి ద్రీ యముక శాస్త్రిగారి ప్రజ్ఞాపాటవం. మహాశక్తి సికశేషం ... ప్రతాపరుద్రుని బంధిం బందీగా చేయుటా ఢిల్లీ కెళ్లి ప్రతాపరుద్రుని విడిపించి ఓరుగల్లు తెచ్చును ... కథాంశము. దీనికి ఎన్నో చారిత్ర కథా కల్పించి కథను పెంచారు. ... చారిత్రాత్మకమైన ప్రకృతాంశాల చేత నాటకము రక్తి గట్టినది. ఇది 10 అంకాల నాటకము. ... విస్తరించ బడింది. ఢిల్లీ ... నాటక ... ఔన్నత్యం ... ఓ జాతీయ నాటకంగా భావించవచ్చు. ఈ నాటకం లో 8 గ్రామ్య భేదాలు ప్రయోగించారు. శాస్త్రిగారి వాల్మీకిన అనుభవాలు ఈ నాటకంలో అక్షరరూపం

వాళ్ళాయి. ప్రతాపరుద్రీయంలో పేరిగాడు "నేను కండ పీనుగు పెడుతుకొన్నావో, పట్టుకొంటే వదలను" అని శిష్యులు బెదిరించే వాక్యం శాస్త్రిగారు విశాఖపట్నంలో నివసించే రోజులలో పొరుగింటి గోజమాలి తన శిష్యుడు ఇదే మాటతో బెదిరించేవాడట. విశాఖపట్నంలో ఘనపంథా అనే బ్రాహ్మణ కుటుంబముండేది. వారు ఓడ వ్యాపారులు. దానిని ప్రతాపరుద్రీయ చతుర్థాంకంలో వాడారు. ప్రతాపరుద్రీయములోని పేరిగాడు శాస్త్రిగారి ఉద్యోగ ధర్మంలో తోడపడిన సూరులలో ఒక బంట్రోతు. వానిని ఆ రోజులలో శాస్త్రిగారు ఐత్తంతో శాస్తి చేసారట. నాటకంలో చాకలికి ఆ పేరే పెట్టి వానికి చిరస్థాయిత్వం కూర్చారు. గురజాడలో గిరీశం, పానుగంటి వారిలో జంఘాల శాస్త్రి, వేదం వారి పేరిగాడు, యుగంధరుడు ఆంధ్ర రచయితలు తమ ప్రతిభచే సృష్టించిన కొన్ని పాత్రలు. ఈ నాటకంలో పదవ పాటలు శాస్త్రిగారి జానపద వాఙ్మయకారకులకు నిదర్శనం. ఈ నాటకంలో మహమ్మదీయ తెలుగు సంభాషణా ధోరణి శాస్త్రిగారి హాస్య రచనాశైలికి నిదర్శనం. "కుశాల్ సామి మీకి కోటి ఎక్వా ఇచ్చినక్వా బుడ్డే షూసోంటావ్ రేబాత్మన్" అనేది ఇదా. వారి బొబ్బిలియుద్ధ నాటకం చారిత్రిక సంబంధమైనది. ఇందు యుద్ధవీరం ప్రకాశవంతంగా ఉన్నది. అందలి బొబ్బిలి వీరులు వీర స్త్రీలు చూపిన శౌర్య సాహసాలు, మానాభిమానాలు ఏ దేశ చరిత్రలో కూడా కానరావు సన్నివేశాలు. బొబ్బిలి కథలో పాపరాయుని ప్రాముఖ్యం కలదు. ఐతే వెంగళరావు పెండ్లి కథను విస్తరించి 10వ అంకాన్ని కల్పించి మంగళాంతము చేయుట శాస్త్రిగారి అభిప్రాయము నాటకాంతంలో బొబ్బిలిలో బెబ్బులిగా ప్రవర్తించిన పాపారాయుని తీరు ప్రశంసనీయం. ఉషాపరిణయంలో బాణాసుర గర్వభంగం ప్రధానాంశం. విష్ణుకథ సంధి బట్టి ఉషాపరిణయం ప్రధానాంశమవుతుంది. భాగవత హరివంశాలలోనున్న ఈ కథ కొన్ని కథాంశములు ప్రక్షిప్తి శాస్త్రిగారు కల్పించిన నాటకమిది. తృతీయాంకంలోని అనిరుద్ధుని చంద్ర మరియా చిత్ర ఉషా సంభాషణలు ప్రబంధోచితములై యున్నవి. ఇందలి చిత్రరేఖ అహ్లాదముల వృత్తాంతం తరువాత కరేణుకా గంభీరవేద ప్రణయ వృత్తాంతము కథాసమగ్రస్ఫూర్తికి పరిపోషకములు. ఈ నాటకంలోని అంకాలు కూడా ఆంగ్ల సంప్రదాయాను గుణముగా విభాగింపబడినవి. వీరి నాటకాలు పరిశీలిస్తే వారు ప్రవేశ పెట్టిన పాత్రోచిత భాషలోని ప్రతిభా వైశిష్ట్యాలు అవగతమవుతవి. సంస్కృత నాటకాలలో భరతముని ప్రకారం ఉత్తమ పాత్రలకు సంస్కృతం, నీచ పాత్రలకు ప్రాకృతం వాడుతారు. కాని తెనుగు నాటకాలలో అది కుదరదం లేదు. దానికి శాస్త్రిగారు క్రొత్త మార్గం చూపెట్టారు. ఉత్తమపాత్రలు పలు గ్రాంథిక ఆంధ్రమును స్త్రీపాత్రాదుల చేత వ్యవహారిక గ్రామ్యం పలికించారు. ఈ వ్యావహారిక భాషలో సరసత్వాన్ని చమత్కృతిని చక్కగా చూపారు. ప్రతాపరుద్రీయంలో ఆంగ్లభాషా ప్రయోగాలకు నాటకాలలో ఉర్దూ భాషా ప్రయోగాలు అపూర్వ హాస్యాన్ని కల్గించాయి. శాస్త్రిగారు కేవలం నాటకములను రచించుటే గాక రంగస్థలం మీద ప్రదర్శింప జేసేవారు. నాడు నెల్లూరు ఆంధ్ర భాషాభిమాన సమాజం ఈ కార్యాన్ని చేపట్టింది. దొరై స్వామి అని పిలువబడు కందాడై శ్రీనివాసంగారు నేదునూరు తిరువెంగళాచార్యులు గారు, పరగుడిపాటి వెంకటాచలపతులు వారి సోదరులు శాస్త్రి గారికి శిష్యులై ప్రతాప, ఉష, శాకుంతలం నాటకాదులను శాస్త్రి గారి సంపాదకత్వం క్రింద ప్రదర్శనలు ఇచ్చుచుండేవారు

4. టీకా తాత్పర్యాలు

సంస్కృత కావ్యాలను సులభంగా విద్యార్థులు చదువుకోవాలని శాస్త్రి గారు కాళిదాస కావ్యములకు ఇతర సంస్కృత గ్రంథములకు సంక్షిప్త టీకాతాత్పర్యము లు వ్రాసినారు. ఉత్తర రామచరితం, కుమారసంభ వం, విక్రమోర్వశీయం, సుభాషితం అనే వాటికి కూడా ప్రతిపదార్థ టీకాతాత్పర్యాలను వెలువరించారు. కొందరు శాస్త్రిగారు సంస్కృత భాషా జ్ఞానము లేకుండా పాఠకులకు తెలుగు [illegible] ఆంధ్రులకు భాషలో సంస్కృత గ్రంథాలు ఈ తీరులో పరిచయం చేయడమేమో అనిపిస్తుంది

5. అలంకార, వ్యాకరణ ఛందో సాహిత్యం

శాస్త్రిగారు విద్యార్థుల సందేహాలు తీర్చుటకు అలంకార సంగ్రహం, కావ్యాలంకార సూత్రావళి అనే వాటికి చంద్రాలోక, కువలయానందములకు అనుగుణంగా వాని సారము సంక్షిప్తంగా 108 అలంకారములు వివరించారు. భానుమిశ్రుని రసమంజరి అనే గ్రంథాన్ని లక్షణాలతో వివరించారు. ఇంకనూ లక్షణ గ్రంథముల వివరణ తెలుగులో ఉండాలని విశ్వనాథుని సాహిత్య దర్పణమును ఆంధ్రీకరించి అలంకార విషయాలను సులభతరం చేశారు. వ్యాకరణ సర్వస్వం అనే గ్రంథం వ్రాసి శబ్దముల సాధుత్వాసాధుత్వము లను తెల్పినారు. కుసంధి ప్రాయములు, విసంధి ప్రాయములు ఉన్నవన్నారు. నానావిధ కల్పితము లైన భాషా భేదముల పరిశీలించి సాధుత్వ నిర్ణయం చేశారు

6. వ్యాఖ్యాన సాహిత్యం

వారు వ్రాసిన వ్యాఖ్యలలో శాస్త్రిగారి ప్రతిభ పాండిత్యాలు ప్రకాశించినవి. శాస్త్రి గారి దృష్టిలో వ్యాఖ్యానమంటే కేవలం పాఠ నిర్ణయం, పద విభాగం, పదార్థ నిర్ణయం, వ్యాకరణ ప్రమాణ నిరూపణం. కవి హృదయావిష్కరణం. అలంకార ఛందో వివేచనం, భావ విశేష వివరణం. శాస్త్ర ప్రమాణ నిరూపణ అనేవి ముఖ్యమైనవి. ఈ శైలిని సంస్కృత కావ్య వ్యాఖ్యాతలైన మల్లినాథుని నుండి వారు అలవరచుకొన్నారు. కావుననే వారికి 'ఆంధ్ర మల్లినాథ ప్రశస్తి' ఏర్పడినది. 'నా మూలం లిఖ్యతే' అనే మల్లినాథుని వ్యాఖ్యాన సిద్ధాంతాన్ని చక్కగా అలవరచుకొన్నారు.

శాస్త్రిగారు సారంగధర చరిత్ర, విజయ విలాసం, శృంగార నైషధం, వసుచరిత్ర, మాల్యద అను నాల్గింటికి వ్యాఖ్యానం వ్రాసినారు. శాస్త్రిగారి వ్యాఖ్యానాలకు ముందే తెలుగు కావ్యాలకు వ్యాఖ్యా నాలు ఏర్పడ్డాయి. అవి ముద్రణకు నోచుకోలేదు. వీరి శృంగార నైషధ వ్యాఖ్య ముద్రణమగునపుడు పూర్వ ముద్రణలో ఉండు మిక్కిలి 2000 తప్పులు దిద్దవలసి వచ్చింది. అందు 1100 అనుబంధంలో ఇచ్చియున్నారు. దీని వ్యాఖ్యకు వారు 'సర్వంకష' అని పేరు పెట్టారు. అలాగే ముద్రితమైన ఈ గ్రంథానికి 300 ప్రతులను 6 సంవత్సరములలో పరిశోధించారు. వైయాకరణుల రెండవ సంస్కృత పఠనములను, భాగవత గ్రంథములను ప్రతులను పరిశీలించారు, సారు పాఠ నిర్ణయం చేశారు, ఆముద్రితాదర్శ ముద్రణ దోషాలు, దుష్ట ప్రయోగాలు ఎత్తిచూపుతూ ఇతర విశేషాం శాలతో 150 పేజీల పీఠిక వ్రాశారు. శృంగార నైషధ పద్యాలకు శ్రీహర్ష నైషధ శ్లోకాలకు అక్కడికక్కడే సర్గపద్య సంఖ్యలను ఉదహరించ

చారు పీఠికలో శ్రీనాథుని అనువాదవైశిష్ట్యాన్ని సోదాహరణంగా వర్ణించారు. మూలానికి మెరుగులు పెట్టదలచి మార్చిన తావ పదవిన్యాసాలను తమ వ్యాఖ్యానంలో విశ్లేషించారు. శాస్త్రి గారి బహుభాషాపాండిత్యానికి, శాస్త్ర వైదుష్యానికి ఇది గీటురాయి. ఇందు వారు ఏ పదమునకు అక్కడే నిఘంటు ప్రమాణం, అక్కడే వ్యాకరణ సూత్ర ప్రమాణము, శాస్త్ర ప్రమాణము, అలంకార ఛందో విశేషాలు వివరిస్తూ పోయారు. కైవార శబ్దమును వివరిస్తూ ఈ శబ్దము తమిళ, కర్ణాటకముల నుండి వచ్చినదని వివరిస్తూ దీనికి స్తోత్రము అని అర్థము వివరించారు. కైవారధర, కైవారి, కైవారిక అనే పదాలు తమిళ, కర్ణాట భాషలలో ఒక పక్షమును అవలంభించువారు అను అర్థములో వివరించారు. చారనరకైవార అనే పదం కర్ణాటక భారత ప్రయోగమని విశదం చేశారు. మరాఠీ, పారశీక నిఘంటులలో దీని అర్థం ఒక పక్షము లేక ప్రతిక్రియ అనే అర్థములో వున్నట్లు తెలుపుతూ ఈ పదం దేశ్యంగా సంస్కృతంలో చేరివుండవచ్చునని అభిప్రాయపడ్డారు. ఆముక్తమాల్యదలో ద్రావిడ జాతీయ పదాల వైశిష్ట్యాన్ని సప్రమాణంగా విశదం చేశారు. ఇందలి విశిష్టాద్వైతంలోని సాంఖ్య, అద్వైత, మీమాంసక, వైశేషిక, బౌద్ధ, చార్వాక సిద్ధాంతాలను స్మృతి పురాణ ధర్మ శాస్త్రముల నుండి సప్రమాణంగా విశదం చేశారు.

ఇక మేఘసందేశమునకు పదప్రయోజనిక వ్యాఖ్య ప్రారంభించదలపెట్టి బొంబాయి, మద్రాసు ప్రతులను తెప్పించి వాటిలోని పాఠ భేదాలను పరిశీలించి ఆ రెంటికంటే విశదమైన ప్రతిని తయారు చేసి వ్యాఖ్యానము వ్రాయుటలో మల్లినాథుడు వ్యాఖ్యా చేయనటువంటి ఉత్తరమేఘశ్లోకాలను కొన్నింటిని శాస్త్రి గారు స్వయంగా వ్యాఖ్యానం చేశారు. ధూమజ్యోతి అనే శ్లోకానికి వ్యాఖ్య వ్రాస్తూ చేతనుడు చేయదగిన పనిని అచేతనుడైన మేఘుని చేత చేయించడమేమిటనే ప్రశ్నకు సమాధానంగా వున్న ఈ శ్లోకానికి చక్కని వివరణ ఇచ్చారు.

7. గ్రామ్య భాషా నిరసనము


శాస్త్రి గారు జీవించినంత కాలం గ్రామ్య వాదాన్ని ఖండించారు. దానికి నిర్ణీతమైన వ్యవస్థ లేదని వారి సిద్ధాంతం. గ్రాంధిక ఆంధ్రభాష లోనే కావ్యరచన చేయాలనేది వారి అభిప్రాయం. ఔచిత్యపరంగా గ్రామ్యాన్ని వాడవలయుననుటయే వారి పాత్రోచిత భాషా సిద్ధాంతం. దీని మీద గ్రామ్యాదేశ నిరసనము, గ్రామ్యభాషా ప్రయోగ నిబంధనము అనే గ్రంథాలు రెండు వ్రాశారు. గ్రామ్యాన్ని విశ్వవిద్యాలయానికి రాక అడ్డుకొన్నారు. నాటకాంలో పాత్రోచితంగా గ్రామ్యం వాడవచ్చునన్నారు. తమ నాటకాలలో వివిధములయిన గ్రామ్యాలు వాడారు. వ్యావహారిక భాషా వాదాన్ని అంగీకరించలేదు. 'అనియమాత్ గ్రామ్యం హేయ త్వ స్వభ్రంశః' అను ప్రమాణమును బట్టి గ్రామ్యమును గ్రంథములలో ప్రయోగింప లేదు. 'లోకానువృత్తానుకరణం' అను భరతముని సిద్ధాంతం ప్రకారం పాత్రోచిత భాషా ప్రయోగం చేయాలన్నారు. ఆ రోజులలో ఈ భాషపై సూర్యాలోకము, శశిలేఖ, ఆంధ్రభాషా సంజీవని, వాగ్వల్లి మున్నగు పత్రికలు విమర్శలు చేశాయి, కవి పండిత సంఘాలు దుమారాలు లేపాయి, శాస్త్రి గారిని గ్రామ్యశాస్త్రిగా నిరసించారు. కానీ క్రమంగా శాస్త్రిగారి సిద్ధాంతమే అందరికీ శిరోధార్యమైనది.

8. పాఠ పరిష్కారము

తన నాటికి ముద్రితములైన సంస్కృతాంధ్ర గ్రంథములు పెక్కు అపపాఠజుష్టములై యుండగా వాటిలో కొన్నింటికి సరియైన పాఠములతో చక్కగా ముద్రించిరి. సంస్కృత పంచతంత్రము, ఆంధ్ర జ్ఞాన వాసిష్ఠ రామాయణము, చిన్నకోట పెద్దన కావ్యాలంకార చూడామణి, శంభుదాసుని సారంగధర చరిత్ర, తిమ్మన పారిజాతాపహరణము ముఖ్యములైనవి. తాళపత్రములు, వ్రాత ప్రతులు పరిశీలించి పాఠ పరిష్కారము చేయుటలో వారికి వారే సాటి. వారు విమర్శించిన గ్రంథాలు గానీ, వ్యాఖ్యానం చేసిన ప్రబంధాలు గానీ అనువదించిన కావ్యాలు గానీ పాఠపరిష్కారము లేనిదే చేసినవారు గాదు. వారి వ్యాఖ్యాన పరిశీలనకు పాఠ పరిష్కారమే జీవనాడి. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి గారు శాస్త్రిగారి సాహిత్యపు విలువను ఇలా విశ్లేషించారు—'సాహిత్యరంగంలో వేదం వెంకట్రాయశాస్త్రి పైకి ఎగిరి అందుకొనని ఎత్తుగాని, క్రిందికి దూకి తాకని లోతుగాని లేదు'. ఇది అక్షరాల నిజం.

ఇలా వివిధ సాహిత్య ప్రక్రియలను విశదం చేస్తూ వారు నెల్లూరులో వుండే రోజుల్లో ఒక సాహిత్య పాఠశాల తమ ఇంటిలో వరండాలో సాయంకాలం సమయమున ఏర్పాటుచేసి బందు రామదాసయ్య గారికి, శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి గారికి, ఓరుగంటి వెంకటకృష్ణయ్య, వెంకటేశ్వర్లకు కావ్యనాటక అలంకార ప్రవచనం చేసేవారు.

వాగ్దేవి పరివస్యయే తన జీవిత పరమార్థమని భావించి అప్రతిమాన సాహిత్య పాటవం చేత ఆంధ్రదేశమున అఖండ జ్ఞాన జ్యోతులను విరజిమ్మిన యుగపురుషునికి సాహిత్యలోకం ఋణపడియున్నది.



భాషా పోరాటంలో తాతాజీ

— ఆచార్య ఎ.బి. సాయిప్రసాద్

భాషాపోరాటానికి ఆద్యుడు ఆదికాలంలో నన్నయ. 19వ శతాబ్దంలో గట్టి పునాది వేసిన వ్యక్తి తాతాచార్రి. కథలతో పాటు, అర్ధానుస్వారము, శకట రేఫం పైన యుద్ధము ప్రకటించి ఆనాటి పండితుల తీవ్ర విమర్శలకు గురైన చార్లెసు ఫిలిప్సు బ్రౌను. (1798–1884). తాతాకి భీష్మాచార్యుడిలాగా పోరాటాన్ని మహాభాషాసంగ్రామాన్ని నడిపిన ప్రప్రథమ సర్వ సైన్యాధ్యక్షుడు కాదుగాని 1937 నుండీ జనవాణి సంపాదకత్వంతో పాటు మహాభాషా సంగ్రామానికి సేనాధిపతిగా నిలిచి సంచలన సంచాలనం చేసిన 'కలం సిపాయి'.

మనలోని పండితులు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఈస్టిండియా కంపెనీపాలన కారణంగానే వ్యావహారిక భాషకు గుర్తింపు వచ్చింది. ఆ రోజుల్లో వచ్చిన అనువాదాలలో మనకు స్పష్టంగా కనిపించే వాడుక భాష ఇందుకు నిదర్శనం. గిడుగు రామ్మూర్తి పంతులుగారి గద్యచింతామణిలో యివ్వబడిన ఈ ఉదాహరణలను గమనించండి.

ఆయన మితాహారి. తరచుగా ఉపవాసంచేసేవాడు. సాధారణమైన బట్టలు కట్టుకునేవాడు. దాసిని చుట్టుకోవడంలో ఒకకొంగును వీపుమీదుగా జార విడిచేవాడు. [మహమ్మదుచరిత్ర-1856గ.చి245]

తల్లి గర్భిణి అయివున్నట్టయితే ప్రసవమయ్యేదాకా ఆగి కలిగిన సంతానం మొగదో, ఆడదో తను కున్నని ఆపయినసే (ఆస్తి) పంచుకోవలసినది (వ్యవహార దర్పణం–1851గ. చి. 291).

స్త్రీ పురుషులు ఒకరితోనొకరు మాటలాడు నట్లు సులభముగా అర్థమయేలాగున సంక్షేపముగా జాతీయరసముతో ఈ గ్రంథమును చేయ నిశ్చయించవడమైంది. డా॥ కొత్తపల్లి వీరభద్రరావు పుస్తకంనుండే పై మాటలు ఎర్రమిల్లి మల్లికార్జునుడు చాహుదర్వేష కథలు (1856) పుస్తకంలో ఆరోజె రాశాడు. పచ్చయప్ప కళాశాల వారు 'సూరి' బిరుదుతో సత్కరించిన చిన్నయ్యగారు బాలవ్యాకరణం (1858) రాయడానికి ముందున్న పరిస్థితి మనకర్థమవుతుంది. నిజం చెప్పాలంటే చిన్నయసూరిగారు తెలుగు భాషా పాణిని. జీవనది లాంటి తెలుగు భాషకు 'బాలవ్యాకరణం' అనే ఆనకట్టను కట్టి నదీ ప్రవాహానికి అవరోధం కల్పించిన వ్యక్తి. కుంఫిణీ వారిచే ఆరడుగుల లోతు గోయిలో పాతిపెట్టబడిన గ్రాంథిక వాదాన్ని బయటికి లాగిన వ్యక్తి మన చిన్నయ సూరిగారు.

చిన్నయ సూరిగారి ఆనకట్ట నిర్మాణం పూర్తి అయి సాహితీ క్షేత్రంలో సాగుబడికి గాను సిద్ధ

వరదంటావికి పది ఇరవై సంవత్సరాల కాలం పట్టింది. ఈ మధ్యకాలంలో వచ్చిన రచనలు వ్యవహారికంలో వున్నాయి వ్యవహారిక భాష బాగా అందరికీ అలవడిన ఈరోజుల్లో కూడా అంత చక్కటి వ్యవహారిక భాష మనకు అగపడదు. ఇప్పట్లో అర్థాను స్వారస్య లేకుండానే సాధారణమైన భాషయందు వాడుక చెయ్యబడుచున్నది. గనుక గ్రామ్య పదములు చాలమట్టుకు సరసమయిన వాక్య రచనలో నంగీకరించి తగినవిగా నేను ఎంచుకుంటున్నాను [హితసూచిని— స్వామినేని ముద్దు నరసింహనాయుడు —1862 గ.వి. రామమూర్తి పంతులు —1935. పుట 185)

పురుషార్థప్రదాయిని (1872 బందరు నుంచి వెలువడిన పత్రిక) సంపాదకీయాన్ని చర్చిస్తూ డా॥ అక్కిరాజు రమాపతిరావు —తెలుగులో సులభమైన వచన శైలితో ప్రపంచ విజ్ఞాన విషయాలన్ని వెలువడ వలసిన ఆవశ్యకతను నొక్కి చూపడం జరిగిందంటున్నారు వారే, తిరుమలరావు)బళ్ళారిలో న్యాయ సంబంధమైన కోర్టు ముఖ్యంగా ప్రీవీ కౌన్సిల్ తీర్పులను వచంటిని అనుకరించారని రాస్తూ తీర్పుల సంగ్రహం మున్నుడి మాటలో ఆయన వాడిన మాటలను యిలా వ్యవహరించారు. దీన్ని వాడుక భాషలో సులభమైన తెలుగు భాషలో సిద్ధపరచి యున్నాను (1872)

ఇంతేకాదు. స్వయాన చిన్నయసూరి గారు 3.11.1842న వర్తమాన తరంగిణి పత్రికకు రాసిన లేఖలో వ్యావహారిక పదాలను విరివిగా వాడారంటున్నారు
పి. లక్ష్మణరెడ్డిగారు

మహారాజశ్రీ వర్తమాన తరంగిణి ఎడిటరు గారి సముఖమునకు ఈ యెడుగున వ్రాసుకున్న పద్యంబు తమ పత్రికలో ప్రచురము చేసి నా అభీష్టమీడేర్చునని తమ ఘనమును ప్రార్థించెదను

తమ విధేయుడగు

చి.సూ॥

'వ్రాసుకున్న' ప్రయోగం [illegible]న్నారు. శ్రీ.పి లక్ష్మణరెడ్డి. అంతేకాకుండా [illegible] తరంగిణి ఎడిటరు. సముఖంనకు ఈయెడుగున వా అభీష్టంబులాంటి ప్రయోగాలు కన్పిస్తాయి అని అంటున్నారు.

చిన్నయసూరిగారి బాలవ్యాకరణం. నీతి చంద్రిక (1853) హిందూధర్మ శాస్త్రసంగ్రహం (1858) లాంటి ప్రబంధాలు కూడా వ్యావహారిక భాషా ఉద్యమం కందుకూరి వీరేశలింగం. గురజాడ అప్పారావు, కొంతవరకు నాగానందం, ప్రతాప రుద్రీయం నాటకాల్లో పాత్రోచిత భాష పేరుతో వ్యావహారికం లేదా గ్రామ్యం వాడిన వేదం వేంకట రాయశాస్త్రి గార్ల భాషా సేవవల్ల పట్టుకొందంది. గురజాడ తమ నాటకం 'కన్యాశుల్కం' [illegible] సంస్కరణకు పీఠిక రాస్తూ శ్రీ [illegible] రత్నం గారి వచనము [illegible] రాయశాస్త్రిగారిని గురించి ఇలాగ [illegible]

The credit of deliberalety in-roducing the vernacular In to Telugu drama in keeping with Sanskrit Tradition belongs to my friend V. Venkataraya sastri.

ఇంతవరకు ఏవొడుదుడుకులు లేకుండా [illegible] భాషాసాహిత్యాలు ముందుకు పోసాగాయి. 1813 లో బ్రిటిష్ పార్లమెంట్ చర్చి మిషనరీ సొసైటి స్థాపనకు సంబంధించిన నిర్ణయం తీసుకుంది. అంతే కాదు దేశ భాషలలో విద్యాబోధన ఉపపాలనికాదా సంకల్పించింది. ఆమేరకు చార్టర్ అక్టుసుపాస్ చేసింది

వెంటనే సెయింట్ జార్జికోటలో ఒక కళాశాలను స్థాపించడం పట్టాభిరామశాస్త్రిగారిని, వెంకటనారాయణయ్యగారిని అధ్యాపకులుగా నియమించడం వరుసగా జరిగాయి. దానితో తెలుగు విద్యార్థులకు విశాల సాహిత్యంతో పరిచయం ఏర్పడడానికి ఒక మహదవకాశం లభించింది. 1820లో ఉపయుక్త గ్రంథకరణ దేశభాషా సభ ఏర్పడి తెలుగులో అప్పటికి, పెద్దకొరతగా వున్న వచనరచనకు పాఠ్యగ్రంథ నిర్మాణానికి నడుం కట్టింది. ఆరోజుల్లో అందుబాటులోనున్న పాఠ్యగ్రంథాలు గురుమూర్తి శాస్త్రిగారి విక్రమార్కుని కథలు (1819) పంచతంత్ర కథలు (1834) ఏనుగుల వీరాస్వామి, కాశీయాత్ర చరిత్ర (1838) మామిడి వెంకయ్య గారి ఆంధ్రదీపిక (ప్రచురణ 1848) బ్రౌన్ బైబిల్ అనువాదం, ఆర్డెన్ [illegible] మొదలైనవి. ఆర్డెన్ బ్రౌన్, మెకంజిలాంటిదొరలు తెలుగు నేర్చుకోవడం వల్ల తెలుగు భాషకు ఎంతో మేలు జరిగింది. భాషా ఉద్యమానికి బీరంగా ఒక రైతే కదా దాసు పచ్చయప్ప కళాశాల మాజీ ప్రిన్సిపాల్ జె. ఎ. యేట్స్ ఒకాయన ఆరోజుల్లో తెలుగు భాష రెండు రూపాలు స్పష్టంగా పొందుతూ వున్నది కావ్యభాషకు వ్యవహారంలో వున్న భాషకు [illegible] పరిచింది. వ్యవహారభాష [illegible] జీవితానికి ఎందుకూ [illegible] [illegible] చేసి వారు [illegible]. ఈ విషయంలో సి. పి. బ్రౌన్ [illegible] అభిప్రాయం [illegible] [illegible] In Telugu the dialect used in ordinary conversation differ so much from that used in grammetically written books. For the same reason a foreigner may be able to real and understand a Telugu book, but at the sametime may be Unable to converse with the Indians or Understand wha they say to him.

1906లో ఏట్సుదొరగారు విశాఖ, గంజాం జిల్లాలకి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్‌గా నియమించబడ్డారు. ఆయన కొన్ని యిబ్బందులకు గురికావడం జరిగింది. ఆవిషయంగా విశాఖపట్టణంలోని మిసెస్ ఎ వి. ఎన్ కాలేజి ప్రిన్సిపాలు శ్రీ.పి.టి. శ్రీనివాసయ్యంగారు వారిని కలిశారు వారితో ఆయన తెలుగు భాషకు సంబంధించిన కొన్ని విషయాలను తెలుసుకుందామనుకున్నారు. అసలు వారికి వచ్చిన కష్టం ఇది.

When I entered the moserable. hovels, as they often were, in which children of the outcastes were permitted to take their firsr steps to learning and observed the Fitiabe waste of time taken to teach them literary forms of words even for simple processes as counting annas that they did not possess. I could see no reason for teaching them a language they would never hear from men of the highter castes. literate or illiterate. was it possibie. I asked to find a cultivated current Telugu for their Instruction

యేట్సుదొరగారి ప్రశ్న భాషోద్యమానికి కొత్త ఊపిరి నిచ్చింది. ఈ ప్రశ్న కారణంగా తెలుగుకు వ్యక్తులు J A యేట్స్‌తో P T శ్రీనివాస అయ్యంగారు, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి పంతులు—వొకరికొకరు దగ్గరయ్యారు. సాహిత్యంలో గ్రాంథికం పేరుతో జరుగుతున్న అరాచకత్వాన్ని పై కారాలు మిరియాలు నూరేలా

చేసింది. వీరిక యికలో క్షోదయం ప్రారంభ
మయింది.

గ్రాంథిక వాదుల ఆక్రోశంతో పై వెలుగు రిని దుష్ట చతుష్టయంగా వర్ణించి వారిపై యుద్ధం ప్రకటించేశారు. ఇంకేముంది రెండు వర్గాలవారు తమతమ అస్త్రాలను ప్రయోగించడం ప్రారంభించారు. 1899 నాటికే సుబ్బయగా పదకొండు నాటకాలలో ప్రాతీలిపి భాష ప్రయోగం జరిగినది. ఈ విషయంగా 1898 డిసెంబరులో మద్రాసులో పండిత పరిషత్తుతో చర్చ జరిగింది. గ్రామ్య వ్యావహారికాన్ని ఆక్షేపిస్తూ శ్రీయుతులు వద్దాది సుబ్బారాయుడు, ధర్మవరం కృష్ణమాచార్యులు నాగపూడి కుప్పుసామయ్య ఇత్యాదులు ప్రసంగించారు. పూండ్ల రామకృష్ణయ్య ప గుడిపాటి వెంకట చలం గ్రామ్యతను ప్రాతీలిపి భాషాపరంగా వాదించారు. మొదట్లో వారి వాదంలో బలం తక్కువగా వున్నందువల్ల వారి మాటలు చెల్లలేదు.

ఇది ఇలా వుండగా ఇంకో వైపు శ్రీ కొక్కొండ వెంకటరత్నం గారిని శ్రీ వేదం వేంకటరాయశాస్త్రి విమర్శించడం వారిని గిడుగువారు విమర్శించడం జరిగింది. దాంతో వ్యావహారికం బలం పుంజుకుంది. గిడుగు గారూ, అప్పారావుగారూ, ఆ రోజుల్లో మద్రాసు విశ్వవిద్యాలయం సెనెట్‌లో వుండేవారు. వారికి విశాఖ, గంజాం జిల్లాలపరాధికారి జె ఏ యేట్స్ ప్రోత్సాహం, విశాఖ ఏ.వి.ఎన్. కాలేజి ప్రిన్సిపాలు చేయూత వున్నాయి కాబట్టి ఆనాటి ప్రభుత్వావి యంత్రాంగాన్ని వొప్పించగలిగారు. ఫలితంగా వ్యావహారికంలో సాగిన రచనలను పాఠ్య గ్రంథాలుగా ఉంచవచ్చునన్న ఉద్దేశం తీసుకుంటూ ప్రభుత్వపు ఉత్తరువు జారీ అయింది. 20–9–1912 నాటి జి. ఓ. ఫారమ్. ఎస్. నం. 3098 వెలువే పెట్టి లక్ష్మీనరసింహం గారి పుస్తకమును స్కూల్ ఫైనల్ విద్యార్థులకు ఉపవాచకంగా నిర్ణయించారు. దాంతో సాంఘిక వాదులు ఆకాశం విరిగి తమ నెత్తిన పడ్డంత బాధపడ్డారు. తమ కక్షలను తీవ్రతరం చేశారు. ప్రముఖ దొడ్డగారైన జయంతి రామయ్యగారి ఆధ్వర్యంలో ఈ వర్గం వారు తమ పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ విషయంలో శ్రీ. బి హెచ్. కృష్ణమూర్తిగారు ఇలా రాస్తున్నారు

On their (M. S. Jayanthi Ramiah, and Others) representation the government appointed two of the members of the parisat on the text book committee. The classicists scored their first round of victory when the government yielded their pressure


ఆ మరుసటి నాడు సైతం వ్యావహారిక భాషను ముందాము తర్వాత దశకాలపు భాష ఉపయోగించాలనడం జరిగింది. ప్రభుత్వ పరంగా ప్రకాశం గ్రాంథిక వాదులు కొంత విజయాన్ని సాధించారు. మాట నిజమే దాంతో గిడుగు గురజాడ వారు తమ పోరాటాన్ని ఇంకా తీవ్రతరం చేశారు. ఈ వర్గం వారి త్రిప్పిప్పి ప్రభుత్వం Madras University Composition committee ఏర్పాటు చేసింది. ఇక్కడ కొంత గూడపుడాడ జరిగింది. సభ్యుల సంఖ్య తక్కువగా వున్నదని గ్రాంథిక వాదులు

రాయలసీమ వారిని కలుపుకున్నారు. దాంతో త్రాసువారి వైపు మొగ్గింది. committee అధ్యక్షుడు ప్రొఫెసర్ కిళాంబి రంగాచారి యీ మాటల్లో వాదనల నిర్ణయాన్ని తెలియజేశారు. The syndicate felt that literary dialect in each of the principal Dravidian language had diverged too far from polite speech and thought it desirable to bring them closer together by fixing, is possible a standard of colloquiality. ఈ గొడ్డలి పెట్టును వ్యావహారిక వాదులు సహించారు. కాలక్రమేణ గ్రంథ వాదులు సైతం తలొగ్గి పట్టు వదులుకున్నారు. 1919 ప్రాంతంలో కందుకూరి వీరేశలింగంగారు మతం మార్చుకొని వ్యావహారవాది అయ్యారు. వారు వర్తమాన వ్యావహారిక ఆంధ్ర భాషా ప్రవర్తక సమాజము (1919, ఫిబ్రవరి 28) స్థాపించి దానికి అధ్యక్షులయ్యారు. ఆ తరువాత గిడుగు మార్గం సుగమమయ్యింది.

తాతాజీగారు కందుకూరి లాగా మతం మార్చుకొన్న మనిషి. 'జనవాణి' పత్రిక సంపాదకుడు కాక ముందు ఆకాలంలో వున్న పండితుల్లాగనే వీరు గ్రాంధిక వాది. 1911లో వ్రాసిన గ్రాంధిక భాషావాదం అనే చంపక మాలికలో వారు వ్యావహారికవాదులను విమర్శించారు. తెలుగును గ్రామ్యంగా వాడిన గ్రామ్యంగా వుండే వ్యావహారిక భాష అనే అర్థంలో నీరస మౌనము జేయకుండ' వుండమని వ్యవహారిక వాదులకు చేశారు. 'అందుకే' దోసిలి యొగ్గి మొక్కేదను. చేకొండాక్షులు, ధర్మరాయుడవన్ అన్నారు. (హారపాళీ), ఈవిధంగా క్రోత్రం పరిణతి ఆర్జించుకున్న తాతాజీని గురించి కొన్ని విషయాలు మనకు తప్పకుండా చర్చించుకోవాలి. వారికి మొదటినుంచీ అన్నది అవునన్నది కాదనడం అనే గుణం మొదట్లోనే వుండేది. తండ్రిగారు చెప్పిన్న వీరి చదువు విషయం చర్చిస్తు "చదువు బ్రాహ్మణులకే గాని మనకు కాదన్నారట వీరి తల్లి గారితో" దాంతో ఆరోజు నుండి కష్టపడి చదవటం ప్రారంభించి అన్ని తరగతులలోనూ వస్తు వచ్చారు. అదేవిధంగా గ్రాంధికం కేవలం బ్రాహ్మణులకు మాత్రం అబ్బిన విద్య అన్న వాదం వినటం చేత అవాదం తప్పు అని వాదించటానికి గ్రాంధిక వాది అయ్యారు. తరువాత కాలానుగుణంగా వారు మారిపోయారు.

గిడుగు రామూర్తిగారి శిష్యులైన తాతాజీలో గురువుగారి పోలికలున్నాయి. గురువుగారు విగ్రహారాధన చేసేవారు కాదట. కాని చివరిరోజుల్లో రెండుపూటలా సంధ్యావందనం చేసేవారట. తాతాజీగారు మొదట దైవభక్తి చింతన గలిగిన వ్యక్తిగా జీవితం ప్రారంభించి, శృంగేరి పీఠాధిపతుల వారి ఆశీస్సులను 'ఆంధ్రవిశారద' బిరుదును పొంది వారిచ్చిన శాలువను చాలాకాలం ధరించేవారు. ఆ తరువాత హేతువాదిగా, వ్యావహారిక భాషా వాదిగా మారి ఆ వుద్యమానికి నాయకులయ్యారు. జనవాణి పత్రికా సంపాదకులుగా తాతాజీ వ్యావహారిక భాషను ప్రోత్సహించారు. పత్రికారంగంలో ఇది వినూత్న ప్రయోగం. అంతేకాదు తాను చేపట్టిన అన్ని ప్రక్రియలలోనూ వ్యావహారిక భాషకు వారు పట్టం కట్టారు.

20 శతాబ్దం మొదటి దశలో గిడుగు వారిని తమ గ్రాంథికవాదంతో ఎదుర్కొన్న తాతాజీ తరువాత తరువాత వారికై పోరాడారు. గిడుగు వారికి గురుస్థానం యివ్వాలి, ఇది ఆంధ్ర కళా పరిషత్తు కర్తవ్యం అంటూ ప్రజామిత్ర (ఆదివారం 1936, మే 10)కు శ్రీయుతులు నారాయణ రావు. యస్. చౌవలి. శ్రీనివాస శిరోమణులతో కలిపి ఉత్తరం వ్రాశారు. ఈ విధంగా భక్తితో పాటు ఆ మహామనీష అధిరోహించిన ఉత్తుంగ శిఖరాల వైపు ఆదరంతో భక్తిశ్రద్ధలతో చూసే అవకాశం కూడా కల్పించుకున్నారు. తాతాజీ భాషామహోద్యమంలో చివరి రోజుల్లో సైన్యాధిపత్యం వహించిన సేనాని. ఈ రోజు విశ్వవిద్యాలయాల్లో రాజకీయ ఉపన్యాసాల్లో, పత్రికా రచనల్లో సినిమా పాటల్లో వ్యావహారిక భాష చోటు చేసుకొనుటకు పూర్తిగా కాకపోయినా కొంత వరకైన కారకుడు మన తాతాజీ.



కవితావీథి

దేశమాత కంఠహారం

-డా॥ టి. గౌరీశంకర్

అక్కడ బ్రిడ్జి తలక్రిందులుగా కనిపిస్తుంది!
అక్కడ ట్రాములు కదిలే పాముల్లా
విశాలమైన వీధుల్లోనే చకచకా సాగిపోతుంటాయి
అక్కడ భూగర్భాన్ని ఛేదించుకొని
రైళ్ళు పరిగెడుతూ ఉంటాయి!
అక్కడ వెలిగే దీపాలతో
రాత్రులు సైతం పట్టపగల్లా ఉంటాయి!
అక్కడ వేగం వేయి ముఖాలతో పలకరిస్తుంది!
అక్కడ చైతన్యం సెలయేరై ప్రవహిస్తుంది!
అక్కడ శాంతినికేతన కేతనాలు
హిమాలయాల కంటే ఎత్తున ఎగిరాయి
అక్కడ వేదాంతోపన్యాసాలు
ప్రణవమై ప్రపంచమంతా మార్మోగాయి
అక్కడ ఉద్యమాలు ఊపిరిపోసుకొన్నాయి
అక్కడ సాంఘిక సంస్కరణ ఆరంగేట్రం చేసుకొంది
అక్కడ సాహిత్యం శ్రీకారం చుట్టుకొంది
అక్కడ సంస్కృతి తనకో అర్థాన్ని సంతరించుకొంది
అక్కడ మతాలన్నీ తోబుట్టువులై మెలిగాయి!
అక్కడ దేశాన్ని కొల్లగొట్టిన తెల్లదొర మకాం వేశాడు!
మూడు శతాబ్దాల క్రిందటే దానిని
తన పరతంత్రపాలనకు రాజధానిగా చేశాడు!
అక్కడి కాళిక నాలిక ఎరుపు
అక్కడి గంగాతరంగాల నురగల తెలుపు
అక్కడి పంటపొలాల ఆకుపచ్చదనం
మన జాతీయ పతాకానికి ప్రతీక!
అది ఆనాడు, ఈనాడు, మరేనాడు
మనదేశంలోనే ఒక మహానగరం
ప్రపంచంలో నాల్గోస్థానాన్ని పొందిన పెద్ద నగరం
ఆధునిక యుగం కన్నకలలకు ప్రతిరూపం
అదే అదే కలకత్తానగరం!
భరతమాత కంఠసీమన తళతళ మెరిసేహారం!

ఇం.నెం. 1-1-217, వివేకనగర్, చిక్కడపల్లి, హైదరాబాదు-500 020.

పరాధీనత !

—వీరం సుందరరావు

పుట్టగానే పుస్తకాలుగా మారి
రిక్షాలమీద పరుగెత్తే యూనిఫాం లై పోతున్నాం
ఎ బి సి డి పరిజ్ఞానంతో
అమ్మ నాన్న స్థానంలో మమ్మీడాడీలమైపో
తున్నాం
బహిరంగంగా కొనుక్కున్న బ్రతుకుకొలువులో
"ఐదు"ను చూపించే గడియారాలమవుతున్నాం

సామాజిక ఒడంబడికలో భాగంగా
భార్యాభర్తలుగా నటిస్తున్నాం
ఇష్టంలేకపోయినా
పక్కమీది పువ్వులమై
నలుగురికోసం అద్వైతం వల్లె వేస్తున్నాం

తప్పనిసరైన అసంకల్పిత చర్యతో
బాధ్యతలేని తల్లిదండ్రులమవుతున్నాం
ఆత్మాభిమానాన్ని అమ్ముకొని
ఫ్యాన్సీ షాపుముందు వేలాడే
ప్లాస్టిక్ బుట్టల్లా బతుకుతున్నాం

మనకు తెలియకుండానే మనం
బజారులో వేలం వేసుకుంటున్నాం

ఎదుటివాళ్ళ తృప్తి కోసం
ముఖంమీద నవ్వుల్ని పులుముకుంటున్నాం
ఆశయాల్ని చంపుకొని ఆదర్శాలు వల్లిస్తున్నాం
రూపాయి సంపాదనే ధ్యేయంగా
ఒకరికొకరు అక్కరలేని బతుకులు బతుకు
తున్నాం

మనల్ని మనం ఆవిష్కరించుకోలేక
'హేంగర్స్'కు వేలాడుతున్న పాతకోట్ల
మైపోతున్నాం
ఎవరో వెలిగించిన దీపస్తంభాల్లా
పతనం అంచున "పరాధీనులమై" నడు
స్తున్నాం

తెలుగు లెక్చరర్ ఇంకొల్లు–523 167 ప్రకాశం జిల్లా.

భారత దేశంలో నూతనాధికారి

—తంగెడ జనార్దనరావు

శతాబ్దాల క్రింద వేసినవేమో రైలు పట్టాలు
పరుగిడుతుందేమో ఆధునిక విద్యుత్ రైలు
వేగాన్ని తట్టుకో లేక తొలగితే ఫిష్‌ప్లేట్లు
జనాన్ని గమ్యం చేర్చకనే రైలు తునాతునకలు

చిటారు కొమ్మన మిగిలిన రసాల పండ్లు
కోయాలని కొత్తమాలి తెచ్చిన నిచ్చెన జూడు
పుచ్చిన నిచ్చెన మెట్లు జవలేని ఉత్త చొప్ప బెండు
రసాల పండ్లుకాదు రాలినవి పదహారు పండ్లు

పుణ్యము పంచగ తీర్థ యాత్రలకు ధర్మమూర్తులు
బయలు దేరిరి బస్సులో వెంట రాగా యాత్రికులు
రోడ్డుపై పట్టు దొరకక జఱ్ఱున జారితే అరిగిన టైర్లు
దొర్లిన జనం ఆ శ్రీశైలం లోయకు బలి పశువులు

పెళపెళ ఉరుములతో నింగి తళతళ మెరవంగ
పొంగే తరంగిణిపై హంగుల నెరింగిన పడవంగు
అద్దరికి సాగెను అద్దమరెయి. మించిన ధైర్యం వంచన జేయగ
పాతాళము జేరెను పడవ ఒక్క తరంగము తోయగ


అంబర చుంబిత హర్మ్యము నిర్మించాలనే తపన
తొందరించగ అందని దూరపు అంతస్తులు లేచెను

133 ఆదర్శనగర్; సుబేదారి, హన్మకొండ—506 010

సతువ జేరని స్తంభాలు బూడిద సిమెంటును వెక్కిరించెను
ఆశలు కల్లలు కాగా నెఱ్ఱెలు బాసిన భవనం నేలకొరిగెను

కమ్మని పాటలు విన్పించుటకై పాటల పోటీ ఏర్పాటాయెను
దుమ్ము దులిపిన పాత వీణకు రాగ తాళము నేర్పుటాయెను
దమ్ము నొదిలి రాగ మెత్తగ వీణతంత్రులు విరిగి పోయెను
నమ్మిన శిష్యులు వమ్ము జేయగ సభలో అభాసు సంభవించెను

చీకటి ముసిరిన మాపటి వేళ ధగధగ మెరిసే కారు మబ్బులు
దిక్కు దోచని బక్కు జీవులకు ఝుంఝూమారుత ఫెళఫెళార్భటులు
కకా వికలుగా చెల్లా చెదురుగ పరుగులు దీస్తూ ఉరికిరి ప్రజలు
వేకువ తోసే రవి కిరణాలకు పఱిచిన మబ్బులు పటాపంచలు



నిశిలో నేను

-నరేశ్

తారా మేఖలా పరీవృతమైన
నిశారణ్యంలో
మనోరేఖ
జనావాసపు వింత బాధల్ని విలోకించింది.
క్షణంలోనే జీవిత జీమూతంలోని
తమః కిరణాలు నన్నావరించాయి.
రాత్రి వలను నాపై విసరడానికి యత్నించాయి.
అజ్ఞాన ధూళి నన్నావరించింది.
ప్రభూ!
నా తమోస్వప్నాన్ని చెరిపేయ్
రేపటి ఉషస్స్వప్నాన్ని ఆలపించే
గీతికను నాకు ప్రసాదించు
చీకటిని అధిగమించే
జ్ఞాన మధూళిని నా కందించు.
విశ్వ కావ్యాన్ని సృజించే శక్తిని నాకు ప్రసాదించు.

5-58, శేరిలింగంపల్లి, హైదరాబాదు-500 133

మందార మాల

ఆంధ్రాంగ్ల నవలల తులనాత్మకత - ఒక పరిశీలన

చింతల సత్యనారాయణ

ప్రపంచ సాహిత్యంలో ప్రముఖస్థానాన్ని సంపాదించుకున్న ప్రక్రియ నవల. 'నావెల్'అన్న పదానికి పర్యాయంగా తెలుగులో నవలను వాడుతున్నాం. ఈ నావెల్ అన్నపదం 'నావెల్లా'అన్న ఇటాలియన్ పదం నుంచి వచ్చింది. లాటిన్‌భాషలో నవలను 'నావ్'అని, గుజరాతీలో నవల్‌కథా అని, మరాఠీ, కన్నడ భాషల్లో 'కాదంబరి' అని, బెంగాలి, హిందీలలో 'ఉపన్యాస్' అని పిలుస్తున్నారు. ఈ ప్రక్రియ తెలుగులో 'నవల'అని పిలువబడుతున్నది.

ఈ నవల ప్రక్రియను మనవారు మొదట్లో వచన ప్రబంధంగా గుర్తించారు. కందుకూరి, గోపాలకృష్ణమ్మశెట్టి తాముబరాసిన రాజశేఖర చరిత్రను శ్రీ రంగరాజ చరిత్రకు వచన ప్రబంధమని పేరుపెట్టారు. కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు మొదటిసారిగా ఈ ప్రక్రియకు నవల అని పేరు పెట్టారు.

పాశ్చాత్య నవలా విమర్శకులు నావెల్, ఫిక్షన్ అన్న పదాలను సమానార్థకాలుగా వాడారు. ఆంగ్లసాహిత్యంలో ఫిక్షన్ అంటే కల్పనా సాహిత్యమని చెప్పబడింది. ఈ నవల [illegible] రచయిత అనుభూతి, అనుభవాలతో పాటు సామాజిక దృక్పథం ప్రాధాన్యం వహిస్తుంది. నవలా ప్రక్రియ పాశ్చాత్య సాహిత్యంలో మొదటిసారిగా [illegible] పుట్టిందనే అభిప్రాయాలున్నాయి. క్రీ.శ. 1000 సంవత్సరంలో లేడీ మురసాకి రాసిన 'గెంజిగాథ' మొదటినవల అని డేన్ సౌరత్ అభిప్రాయపడ్డారు. అందుకు చారిత్రకాధారాలు [illegible] విమర్శకులు [illegible]. ఆధునిక సమగ్ర [illegible] క్రీ.శ. 160[illegible]లో సెర్వాంటిస్ స్పెయిన్ భాషలో రచించిన 'డాన్‌క్విజెట్'ను ప్రథమ నవలగా [illegible] ఇంగ్లాండులో డానియల్ డిఫో రచించిన 'రాబిన్సన్ క్రూసో'ను ప్రథమ నవలగా పరిగణిస్తారు. హెన్రీ ఫీల్డింగ్ రాసిన 'జోసెఫ్ ఆండ్రూస్' నవల ప్రఖ్యాతిని సంపాదించుకుంది. ఛార్లెస్ డికెన్స్, జార్జ్ ఇలియట్, రిచర్డ్‌సన్, థామస్ హార్డి మున్నగు వారు ఈ నవలాప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్ళి అందరికీ అందుబాటులో ఉండేవిధంగా ప్రయత్నం చేశారు.

భిన్న భాషా సాహిత్యాల్లో ప్రక్రియాపరంగా [illegible] గాంచిన ఈ నవలపై [illegible] అభిప్రా

యాలను తెలుసుకోవల్సిన అవసరం ఉంది. ఆంగ్ల నవలారచనా ప్రారంభదశలో ప్రముఖులైన హెన్రీఫిల్డింగ్ నవలను వచనంలో రచింపబడిన హాస్యాత్మక ఇతిహాసంగా పేర్కొన్నారు. మనస్స్థిరగతి ప్రపంచంలోని ఇతిహాసాన్ని హెగెల్ పేర్కొన్నాడు. వీరు తెలిపిన అభిప్రాయాల ప్రకారం ఇతిహాసాలలో కథలు దీర్ఘకాల సన్నివేశాల ప్రాధాన్యం వహించి నవ్వులకి వాటి భిన్నంగా సమకాలీన పరిస్థితులు యదార్థ వ్యక్తిత్వం, సామాజిక జీవన చిత్రణం నవలలో ప్రాధాన్యం వహిస్తాయి. యథార్థ జీవనాన్ని యథార్థ దృష్టితో అధ్యయనం చేసి గద్యరూపంలో వ్యక్తం చేసేదే నవల అని రిచర్డ్ క్రాస్ 'ది డెవలప్‌మెంట్ ఆఫ్ నావెల్'లో తెలిపారు. ప్రతి రచయిత నవలల్లో సమకాలీన పరిస్థితులు ప్రతిబింబించాలనే అభిప్రాయం ఇందులో కనబడుతుంది. రాల్ఫ్ ఫాక్స్ తాను రాసిన నావెల్ అండ్ ది పీపుల్'లో నవల అన్నది మానవుడి జీవిత వ్యాఖ్యానమని తెలిపారు. జే.బి. ప్రీస్ట్లీ ది ఇంగ్లీష్–నావెల్'లో నవల మానవ జీవితానికి ప్రతిబింబం, మిగిలిన సాహిత్య ప్రక్రియలన్నిటి కంటే దీని పరిధి విస్తృతమైందని అభిప్రాయాన్ని తెలిపారు. వీరి అభిప్రాయాల ప్రకారం నవల అన్నది అందరికీ అందుబాటులో ఉంటూ నిజజీవిత సన్నివేశ సంఘటనలకు సంబంధించినదై ఉండాలి. నవల అంటే వాస్తవిక జీవితాన్ని, సత్యం వహాయాలను చిత్రించే ప్రక్రియ అని క్లారా రీవ్ అభిప్రాయపడ్డారు. వీరి అభిప్రాయం ప్రకారం సమాజంలో నున్న ఆచార వ్యవహారాలను, సంస్కృతి సాంప్రదాయాలను నవల ద్వారానే తెల్సుకోవచ్చు. కాలక్రమానుసారంగా మారుతున్న మానవ విలువల్ని, సంస్కృతి సాంప్రదాయాల్ని నేటి సమాజానికి ఎలా అన్వయించుకోవాలో నవల మాత్రమే తెలుపగలుగుతుంది. నవల అన్నది జీవితానికి ప్రతినిధ్యం వహించే ఒక సాధనమని' హెన్రీ జేమ్స్ పేర్కొన్నారు. వీరి అభిప్రాయం ప్రకారం నవల అన్నది ఒక జీవితం లాంటిది. నిజజీవితసన్నివేశాలకు సామాజిక వాస్తవాలకు నవల దగ్గరగా ఉంటుందని తెలుస్తుంది. నవల కథ చెప్తుందని ఇ.ఎమ్. ఫోర్‌స్టర్ అభిప్రాయం వెలిబుచ్చగా, 'నవల తత్కాలాన్ని ప్రతిబింబించే అద్దం' ఆ యుగపు బాహ్య స్వభావాన్ని కాక అంతరంగాన్ని ప్రతిఫలింప చేస్తుందని వాల్టర్ అలెన్ 'ది ఇంగ్లీష్ నావెల్'లో పేర్కొన్నారు. వీరి అభిప్రాయం ప్రకారం నవల గత కాలపు సమకాలీన పరిస్థితులను చూపిస్తూ దిగజారి పోతున్న మానవతా విలువల్ని కాపాడుకోవల్సిన ఆవశ్యకతను తెలియజేస్తున్నది.

వాస్తవాలు సత్యంకానప్పుడు జీవితాన్ని ఎంత వివరించినా ప్రయోజనం ఉండదు' అన్న కొ. కుటుంబరావుగారి మాటల్లో జీవిత అనుభవాలు సత్యాలు కాలక్రమానుసారంగా తెలుస్తాయే కాని ఒకేలా ఉండవు. ఒకరోజు ఉన్న మానవతా నైతిక విలువలు ఇంకోరోజు ఉంటాయన్న నియమం లేదు. నవల వచనంలో కాక పద్యాత్మకంగాను, పదగద్యాత్మకంగాను ఉండవచ్చునన్న' నోరి నరసింహశాస్త్రిగారి మాటల్లో సమయ సందర్భానుసారంగా నవల అందరికి అందుబాటులో (పండిత, పామరులకు) ఉండి అర్థమయ్యేలా ఉండాలి. వాస్తవిక జీవితాన్ని గురించిన కాల్పనిక కథ నవల' అని మొదలి నాగభూషణ శర్మగారు అభిప్రాయపడ్డారు. రచయిత తనలోనున్న సృజనాత్మక శక్తికి తోడుగా జీవిత వాస్తవాలను జోడించాలని వీరి అభిప్రాయం తెలుపుతుంది. వ్యక్తుల జీవితాన్ని ప్రధానంగా తీసుకొని సామాజిక జీవితాన్ని స్ఫురింప చేసే సాహిత్య ప్రక్రియ నవల" అని ఆర్. ఎస్. సుదర్శనంగారు అభిప్రాయపడిరి. మనిషి జీవితా

నికి-సమాజానికి విడదీయరాని అవినాభావ సంబంధ ముంటుందని వీరి అభిప్రాయం తెలియజేస్తున్నది.

ప్రాచ్య పాశ్చాత్యుల అభిప్రాయాలను క్రోడీకరిస్తే నవల అన్నది నాటకం లాంటిదికాదు. నవల లోని ఇతివృత్తం రచయిత ద్వారా నడుస్తుంది. దీనివల్ల జీవితసత్యాలు, జీవిత తత్త్వం బహిర్గత మౌతుంది. రచయిత వ్యక్తిత్వాన్ని–కథానాయకుని వ్యక్తిత్వాన్నీ అంచనా వేయడానికి వీలుంటుంది. రచయిత నిత్య జీవితంలోని వ్యక్తులలాగా పాత్రలను తీర్చి దిద్దుతాడు. జీవిత సమస్యలు, సంఘర్షణలు, జీవితం మీద తనకున్న అభిప్రాయాలను సమాజానికి అనుగుణంగా తీర్చిదిద్దుతాడు అంతేగాక నవల అన్నది భిన్న వ్యక్తుల పరస్పర సంబంధాలను, సాంఘు కాచార వ్యవహారాలను, మానవతా, నైతిక విలువలనూ తెలుపుతుంది, అట్టడుగు వారితో బాటు అత్యున్నత స్థాయి వారికి సమాదరిస్తుంది. మానవ జీవితపు వివిధ దృక్కోణాలను నవల చూపించగలుగుతుంది.

భాషలు వేరైనా భావమొక్కటన్న ఆలోచన మానవుడు సమకాలీన పరిస్థితులను బట్టి ప్రవర్తించేతీరు 'వారినుండి వెలువడే స్పందన ప్రతిస్పందనలు' భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమైన తీరు ప్రపంచ సాహిత్యం తెలియజేస్తుంది. భిన్న భాషల్లో ఇమిడియున్న సంస్కృతి సాంప్రదాయాలను తులనాత్మక అధ్యయనం ద్వారా స్పష్టంగా తెలుసుకోవడానికి వీలుంటుంది. ఈ అధ్యయనంలో అనుకరణలు, అనుసరణలు, ప్రభావాలు ప్రముఖపాత్ర వహిస్తాయి.

కందుకూరి వీరేశలింగం పంతులుగారు క్రీ.శ. 1878లో నవలా ప్రక్రియను తెలుగులోకి తేవాలనే ఉద్దేశ్యంతో ఆలివర్ గోల్డుస్మిత్ రాసిన వికార్ ఆఫ్ వేక్‌ఫీల్డు' ఆధారంగా రాజశేఖర చరిత్రను రాశారు రెండు నవల్లోని కథానాయకుల పాత్రలూ, కథ నడిచే విధానం, ఇతివృత్తం, సన్నివేశ సంఘటనలు భిన్నత్వంలో ఏకత్వానికి దర్పణం పట్టాయి. జొనాధన్ స్విఫ్టు రాసిన 'గలివర్ ట్రావెల్స్'ను చదివిన కందుకూరి దానికి ప్రభావితుడై 'సత్యరాజా పూర్వదేశ యాత్రలు' అన్న మరో గ్రంధాన్ని రాశారు. గలివర్ ట్రావెల్స్‌లో అనాటి ఆంగ్లరాజకీయాలు' సమకాలీన —క దౌర్జన్యాలు, సంఘంలోని అవినీతి, మూఢ విశ్వాసాలు, ప్రభువుల నిరంకుశత్వం వర్ణించబడింది సత్యరాజాపూర్వదేశయాత్రలో దేశంలోస్త్రీల యెడం జరుగుతున్న అన్యాయాలు సంఘంలో వారి కున్న స్థానం, మూఢ విశ్వాసాలు, సమాజపు విభిన్న పోకడలు వర్ణించడం జరిగింది.

అనాటి సమాజంలో నవలలకు ప్రాధాన్యత ఎక్కువగా లేదు. 1891 నుండి చింతామణి సాహిత్య మాసపత్రిక నవలా రచన పోటిని నిర్వహించింది. చిలకమర్తి వారు రాసిన రామచంద్ర విజయానికి 1894లో హేమలతకు 1896లో, కర్పూర మంజరికి 'మొదటి బహుమతులు వచ్చాయి, వీరికే కాక తల్లా ప్రగడ సూర్య నారాయణ, ఖండవల్లి రామచంద్రుడు, గోదేటి కనకరాజు, దేకుమళ్ల రాజగోపాలరావు మొదలైన రచయితలు బహుమతులు పొందిరి. రచన ద్వారా నవల సాహిత్యప్రక్రియగా వెలుగొందిదనుటలో సందేహం ఏ మాత్రం లేదు.

ఉన్నవవారి 'మాలపల్లి' సమకాలీన సమాజాన్ని ప్రతిబింబించిన నవల. వాస్తవిక చిత్రణ ఆదర్శవాదం, అత్యద్భుత శిల్ప సమ్మేళనంలో ఆవిర్భవించిన ఈ నవల రాజీయాలకాలను అద్దంలో చూపించింది. సమకాలీన సామాజిక,

ఆర్థిక, రాజకీయాంశాలు మాలపల్లి నవలకు ఇతి వృత్తాలయ్యాయి. అట్టడుగు ప్రజల సమస్యలు— సామాజిక పీడన; ఆర్థిక దోపిడి ఇందులో చిత్రించ బడినవి. రామమోహనరావుగారి కొల్లాయి గట్టితేనేమి నవల్లో సంస్కరణోద్యమానికి జాతీయోద్యమానికి గల అవినాభావ సంబంధం చెప్పబడింది. అడవి బాపిరాజు గారి నారాయణరావు. కోనంగి, హిమ బిందు,గోన గన్నారెడ్డి మున్నగు నవలు పాశ్చాత్య సాహిత్య ప్రభావానికి లోనైనవే ఉప్పల లక్ష్మణరావు రాసిన అతడు ఆమెలో కథ మొత్తం ప్రతినిత్యం రాసుకునే దినచర్యతో కొనసాగుతుంది. సమకాలీన సామాజిక పరిస్థితుల చైతన్యానికి ప్రతినిధులుగా నవలలోని పాత్రలు తీర్చిదిద్దబడ్డవి.

విశ్వనాథ వారి వేయిపడగలు మహావిజ్ఞాన సర్వస్వం లాంటిది. సాహిత్యం, మతం, రాజకీయం సంస్కృతి, సాంప్రదాయం మున్నగు అనేకాంశాలు ఈ నవల్లో వర్ణించబడ్డవి. వీరు రాసిన చెలియలి కట్ట, తెరచిరాజు, స్వర్గానికినిచ్చెనలు, మాబాబు, జేబుదొంగలు మొదలైన నవలల్లో మత, సాంఘిక విశ్వాసాల ప్రాధాన్యత వహించాయి. నోరినరసింహ శాస్త్రిగారి రుద్రమదేవి, నారాయణభట్టు, కవిసార్వ భౌముడు. కవిద్వయం, ధూర్జటి మొదలగు నవలలు తెలుగువాళ్ళ చరిత్రకు ప్రతిబింబాల్లాంటివి. కె. కుటుంబరావుగారి రచనల్లో మధ్యతరగతి కుటుంబాల స్వతంత్ర పిలుపులు, ఆత్మవంచనలు. భయాందోళనలు కనబడతాయి. వీరు రాసిన 'చదు వు' అన్న నవల అనేక సామాజికాంశాలకు అద్దం లాంటిది. జి.వి. కృష్ణారావు రాసిన కీలుబొమ్మలు ఆధునిక నాగరికతను, రాజకీయాలను, వర్ణించింది. ఈ విధంగా కొనసాగిన నవలా రచనా విధానం కాల పరిణామ క్రమంలో చైతన్యస్రవంతి రచనా శిల్పంలో కొనసాగింది.

"మనిషి మనః ప్రపంచంలో చెలరేగే వివిధమైన, విరుద్ధమైన భావాలను యథాతథంగా ప్రదర్శించే ప్రయత్నమే చైతన్య స్రవంతి రచనా విధానం. ఈవిధమైన రచనా శిల్పానికి ఆంగ్లంలో స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్ అనే పేరు. సమయ సందర్భానుసారంగా ఒకదృశ్యం కనబడడం వెనువెంటనే మరోదృశ్యంపై మనసు మరలడం, ఏదో ఒక మార్పు మున్నగు అనేకాంశాలు ఒక సన్ని వేశాన్ని గుర్తుచేస్తాయి. ఇవి కాక స్మృతులు అను భవాలు, పునశ్చరణ, ఊహలు, వాంఛలు, కోపం, ద్వేషం, సానుభూతి, జాలి, కామం, అసహ్యం, అశ్లీలం, దుఃఖం, తర్కం- ఇలాంటివి ఎన్నో భావాలు మానసికంగా కదులుతుంటాయి. ఇవన్నీ చైతన్య స్రవంతి రచనా శిల్పక్రమంలో భాగమే అవుతాయి: క్షణికమైన ఒక అనుభవాన్ని మొత్తం జీవితాను భవంతో ముడిపెట్టి రెండింటి తారతమ్యాలు ఎలాంటి బేధాలు లేకుండా వున్నవి వున్నట్లు ప్రదర్శింప జేయడమే చైతన్య స్రవంతి రచనా శిల్పం అని బుచ్చిబాబు నిర్వచించారు. డా।సి. నారాయణరెడ్డిగారు చైతన్యస్రవంతి అనేది ధారవాహిక జ్ఞానప్రవాహం అని నిర్వచించిరి. ప్రయత్నపూర్వకంగా స్మృతి పథంలోకి తెచ్చుకున్న జ్ఞాపకాలు కప్పివేస్తున్నప్ప టికీ మధ్యమధ్య అసంగత స్మృతులు మెరుపులా తలెత్తుతుండడం జరుగుతుంటుంది. కానీ తిరిగి ఇచ్ఛిక స్మృతుల జాడ కనబడగానే ఇవి మాయమై పోతుంటాయని బెర్గ్‌సన్ అభిప్రాయపడిరి. ఆచార్య పిడ్లేసైతం ఈ విషయాన్ని సమర్థిస్తూ రచయిత బాహ్య ప్రకృతినుండి బాహిరమైన ప్రవర్తననుండి తనదైన వైయక్తిక ప్రపంచపు రెపరెపలాడే వల్చటి సిరల్లోకి మలగిపోవడమే చైతన్య స్రవంతి రచనా విధానమని అభిప్రాయపడిరి. స్ట్రీమ్‌ఆఫ్‌కాన్షస్‌నెస్‌కు

తెలుగులో చైతన్య స్రవంతి [illegible] పేరు పెట్టింది బుచ్చిబాబు.

చైతన్య స్రవంతి [illegible] ఆంగ్లసాహిత్యంలో ఒక ప్రత్యేక ప్రక్రియగా వెలుగొందింది. ఈ రచనాశిల్పానికి [illegible] జేమ్స్ జాయిస్. వీరు రాసిన 'యులిసిస్' నవల చైతన్య స్రవంతి రచనా శిల్పంలో [illegible] నవల. ఇలాంటి రచనా శిల్పాన్ని [illegible], రిచర్డ్సన్, వర్జీనియా వుల్ఫ్ మొదలైనవారు కొనసాగించారు. విలియమ్ ఫాక్నర్ [illegible] 'ది సౌండ్ అండ్ ది ఫ్యూరీ' వంటి నవల్లో చైతన్య స్రవంతి రచనాశిల్పం [illegible]. వర్జీనియా వుల్ఫ్ రాసిన '[illegible]'లో సమాజంలో జరుగుతున్న [illegible] కళ్ళకు కట్టినట్లు చూపించారు.

ఆంగ్లసాహిత్య ప్రభావంతో ఆధునిక తెలుగు సాహిత్యంలో చైతన్య స్రవంతి రచనలు వెలువడ్డాయి. ఈ రచనలు ఒకేసారి కాకుండా పరిణామ క్రమంలో [illegible]. పాశ్చాత్యదేశాలలో మనస్తత్వశాస్త్రానికి సంబంధించిన పరిశోధన ఫలితంగా మనిషి [illegible] నూతన జ్ఞానం కలిగింది. మనసులో చెలరేగే భావాలు ఒక క్రమంలో [illegible] ప్రవాహ రూపంలో [illegible] రచయితలు గుర్తించారు. ఈ కారణంగానే చైతన్య స్రవంతి రచనా శిల్పం రూపుదిద్దుకుంది. వీరి రచనలతో పరిచయం [illegible] ప్రభావితులైన తెలుగు రచయితలు తమ నవలల్లో ఈ రచనా శిల్పాన్ని కొనసాగించారు.

గోపీచంద్ రాసిన 'అసమర్థుని జీవయాత్ర'లో నాయకుని [illegible] జరిగే సంఘటనలు [illegible] అంతర్యంలో చెలరేగే భావాలను [illegible]. ఈ నవల ఆంధ్ర సాహిత్యంలో [illegible] వైజ్ఞానిక నవలగా గుర్తించబడింది. నవలలో నాయకుని అనుభూతులు, గతంలో గడిచిన [illegible] స్మృతులు చైతన్య స్రవంతి రచనాశిల్పాన్ని గుర్తుచేస్తాయి. బుచ్చిబాబు రాసిన 'చివరకు మిగిలేది' నవల ఈ రచనా శిల్పానికి మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. ఈ నవల కథానాయకుని [illegible] విపరీతమైన [illegible] ప్రేమ, [illegible] రాగం ఉంటాయి. [illegible] దృష్టిలో ఆమె [illegible] లోకం దృష్టిలో ఆమె పతిత. ఆమె [illegible] మీద లోకాన్ని పద్ధతి పాటించ లేదు. [illegible] ఒక పాత్రగా [illegible] చైతన్య స్రవంతి [illegible] కాలంలో [illegible] మే సాక్షాత్కరిస్తుంది. [illegible] 'అల్పజీవి' మనోవైజ్ఞానిక [illegible] చైతన్య స్రవంతి శిల్పాన్ని ఉపయోగించిన [illegible] తెలుగు నవలల్లో అల్పజీవి మొదటిది. ఈ నవల్లో [illegible] ఏర్పడుతుందని [illegible] ప్రభావం సాధారణ [illegible] అభిప్రాయం [illegible] సంస్కారాలలో [illegible] శిల్పం కనబడుతుంది.

వినుకొండ [illegible] రాజు రాసిన 'ఊబిలో దున్న'లో చైతన్య స్రవంతి [illegible] కనిపించినా కథాశిల్పం [illegible]. [illegible]లో [illegible].

దున్నా[illegible] జుకేషన్ [illegible] ఆతని స్త్రీ[illegible] [illegible] తోటి స్పందనలు [illegible] గద్దుకోవటాన్ని, పెళ్లి [illegible] వాటి రాశ్యాయాల్లో, [illegible] లో [illegible] విషయాల్లో [illegible]. [illegible] 'హమమ్మావాల్' [illegible] వ్యవస్థ [illegible] [illegible] వచనా శిల్పం [illegible]. [illegible] వికాసం వరకు చైతన్య స్రవంతి రచనా [illegible] కొనసాగింది. మొదట నవల [illegible] అంపశయ్య [illegible] నవలలో జేమ్స్ జాయిస్ [illegible] 'యులిసిస్' [illegible] విస్తృతంగా [illegible] [illegible] ఈ [illegible] విద్యార్థి హాస్టల్ జీవితం. [illegible] వంచనలు. మనుషుల భయం, రాజకీయాలు [illegible] [illegible] ఇందులో [illegible]. జేమ్స్ జాయిస్ రచించిన 'యులిసిస్' [illegible] మనసులో స్ఫురించే ఆలోచనలు, [illegible] ప్రదర్శించబడ్డాయి.

భిన్నభాషా సాహిత్యాల [illegible] ప్రభావము [illegible] ప్రముఖ రచయితలు తమ భాషా సాహిత్యాల్లో [illegible] [illegible] జేశారు. మా[illegible] రాసిన '[illegible]' [illegible] భాషా సాహిత్యంలో [illegible] [illegible] మొత్తం [illegible] ప్రముఖ స్థానాన్ని [illegible] ఈ నవల [illegible] [illegible] [illegible] ఖ్యాతను సంతరించుకుంది. [illegible] భాషా ప్రభావితులై [illegible] తమ భాషా సాహిత్యాల్లో [illegible]. టాగూర్ '[illegible]' [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తాత్త్విక [illegible] [illegible] ఆలోచనలు [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] కాక్రొ ముళ్ళపూడి వారు ఆం[illegible] [illegible] తుల్లో తమ [illegible] [illegible] వారి రచనల్లో [illegible] [illegible] పరిస్థితుల [illegible] [illegible] [illegible] స్థలాలు [illegible] [illegible] [illegible] [illegible] స్పందించే [illegible] [illegible] తెలుస్తుంది. [illegible] రాసిన నవల [illegible] మరి [illegible] [illegible] లో [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. భిన్నస్థలాలు— సంస్కృతి—సంప్రదాయాలు [illegible] [illegible] [illegible] [illegible] స్పష్టం.

ప్రఖ్యాత నవలా [illegible] [illegible] ఎర్నెస్ట్ హెమింగ్వే [illegible] '[illegible]' నవలను [illegible] [illegible] [illegible]గారు '[illegible] [illegible] [illegible] [illegible] సన్నివేశంలో [illegible] [illegible] నాయకులు వృద్ధ సమాజానికి [illegible] కనబడతారు. [illegible] [illegible] ప్రతీకలుగా కనబడతాయి [illegible] యుద్ధానికి వెళ్ళే వీరుల్లో [illegible] [illegible] [illegible] నాశనం చేయవచ్చు [illegible] [illegible] లేం" అన్న ఎర్నెస్ట్ హెమింగ్వే [illegible] లిరువురికీ వర్తిస్తాయి [illegible] [illegible] [illegible] ఈ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భాషలు వేరైనా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible]
[illegible]
[illegible], హైదరాబాద్

కృతజ్ఞతకు పట్టం కట్టిన నవల మా బాబు

ఎస్. ఎస్ రాజు

'నేను పుట్టక ముందే మా నాన్న మా అమ్మ చచ్చిపోయారు. కొందరికి పుట్టకముందే తల్లి గూడా యెలా చచ్చిపోతుందని అనుమానం పుట్ట వచ్చు! అవిడ్ని మదరాసు జనరల్ ఆస్పత్రిలో చేర్చారట. నన్నప్పుడావిడ కడుపుతోవుందట తొమ్మిది నెలలూ నిండి ప్రసవించేందుకే ఆస్పత్రికి తీసుకు వెళ్ళారట!

ఆవిడకి జ్వరం వచ్చి సంధిపుట్టి చచ్చిపోయింది. చచ్చిపోయిన నిమిషానికల్లా ఆపరేటు చేసి నన్ను బయటికి తీశారట' ఇంక ఏ నిమిషమైనా నేనూ చచ్చిపోవలసిందే కానీ, నేనిన్ని కష్టాలనుభవించాలని భగవంతుడు నా నొసట వ్రాసియుంచితే అట్లా ఎందుకు జరుగుతుంది?'

అంటూ ప్రారంభమైన 'మాబాబు' నవల విశ్వనాథ సత్యనారాయణగారి విశిష్ట రచన. తెలుగు నవలాలోకంలో ఒకింత భిన్నమైన ధోరణిలో కనిపించే ఈ నవల పలువిశేషాంశాల కూడలియై అలరారుతున్నది. మొదటిపేరా చదవగానే తెలుస్తుంది నవలా నాయకుడికి కష్టాలు ఎక్కువని. ముడి వజ్రాన్ని చూస్తే మామూలుగానే కనిపిస్తుంది కానీ దానికి నైపుణ్యంతో సానపెట్టినప్పుడు అది కళ్ళు జిగేల్మనేలా కాంతులీనుతుంది. వ్యక్తి కూడా అంతే మామూలుగానే కనిపిస్తాడు కానీ కష్టాలన్నీ వాడి కెదురైతే వాటికి తట్టుకొని నిలబడ్డ తీరు తెలియజేస్తుంది వాడి స్థాయిని. 'కష్టాలు కాలం పెట్టిన పరీక్ష' అనుకుంటే వాటిని తట్టుకోవడానికి చిరునవ్వుతో వాటి నెదుర్కోవడానికి మనిషి సదా సన్నద్ధుడు కావాలి అన్న సందేశాన్ని అందించే ఉద్దేశంతో కూర్చబడింది మాబాబు

మారుతున్న లోకంలో మానవుడికెదురయ్యే కష్టాల్ని సూచిస్తూ వ్యక్తిత్వాన్ని పరచి పోకుండా చూసుకొమ్మన్న సూచనను కూడా అందిస్తారు విశ్వనాథ మా బాబు కథానాయకుని ద్వారా.

సగటు మానవుని కెదురయ్యే కష్టాలన్నీ నవలలో నాయక పాత్రకు ఎదురుకావడం అరుదు. లోకంలో ఎవరికీ రాని కష్టాలు రావడం వాటిని ఎదుర్కొని ధీరుడిగా నిలవడం. అసాధారణమైన తెలివి తేటలు నేర్పు, ధైర్యం వంటి పలు విశేషాల్ని నాయకుడికి కట్టబెట్టడం ద్వారా రచయితలు నాయకుణ్ణి వాస్తవిక చిత్రణకు దూరంగా ఉంచుతారు. దానిని కొద్ది దూరంలో ఉంచిన నవలలు కొన్నైతే కడు దూరంలో ఉంచిన నవలలు ఎన్నో ఉన్నాయి. విశ్వనాథ నవలల్లోని నాయకుల్లో కెల్లా సమాజ జీవన స్థితిగతులకు మిక్కిలి దగ్గరగా ఉన్న వ్యక్తి మా బాబు నవలా నాయకుడే నంటే అతిశయోక్తి లేదు.

మా బాబు నాయకుడు వేయిపడగల్లోని ధర్మారావులా మూర్తీభవించిన ధర్మమూర్తి కాడు. తెఱచి రాజులోని సారధిలా అద్భుత నటుడు కాడు ఏకవీరలోని కుట్టానులా నాగరికుడు కాడు తనమాటల్లో తన చేతల్లో తన చరిత్రలో ఏ అద్భుతాన్ని ప్రదర్శించని సగటు సాధారణ మానవునిగా చిత్రితమైనాడు. అయినా కూడా అతని సామాన్యతలో ఒక మాన్యత కనిపిస్తుంది అయా నాయకుల్లో కనిపించే సర్వసుగుణాలూ అతనిలో నిక్షిప్తమై ఉన్నాయి.

అతని సంస్కారము అర్థించేసి మెచ్చి అతని కృతజ్ఞత అనితర సాధ్యమైనట్టిది.

మాబాబు నవలా నాయకునికి పేరు లేదు. ఆమాట కొస్తే ఒక్క వంటావిడకు తప్ప మాబాబు నవలలో ఎవ్వరికీ పేర్లు లేవు (కథానాయకుడు తన నాదరించిన మాబాబు పెద్దకొడుకును అప్పుడప్పుడూ 'స్వామి' అని పేర్కొనడం కూడా కనిపిస్తుంది).

నాయకునికి కానీ నవలలో మరొకరికి కానీ పేరు లేకుండా ఆ పాత్రలో తను ప్రవేశించి తన పరంగా పాత్రపరంగా రచయిత కథనాన్ని కొనసాగించడం నవలా సాహిత్యంలో కథా సాహిత్యంలో కనిపించడం మామూలే. ఐతే నవలలో ఏ పాత్రకూ పేరు లేకుండా నాయక పాత్రకు తాను అంటిబెట్టి తనతో గల సంబంధాలు ఆధారంగా మొత్తం కథనంతా నడిపించే పద్ధతి 'మాబాబు'కు కూర్చబడిన పలు విశేషాంశముల్లో కెల్లా విశిష్టమైనదిగా చెప్పవచ్చు.

జీవితం అందరికీ వడ్డించిన విస్తరికాదు. కొందరికది పోరాటం. మరి కొందరికి నిత్య పోరాటం సుఖ దుఃఖాలు వెలుగు నీడలూ లాంటి వాటితో జీవితాల్ని పోల్చుతుంటారు. ఐతే కొన్ని జీవితాలకు సుఖాలు, సంతోషాలు వెలుగులే తప్ప దుఃఖాలు చీకట్లు కష్టాలు కనబడవు. మరికొన్ని జీవితాల్లో ఇవి తారుమారై కనిపిస్తాయి. పడవ సాఫీగా సాగుతున్నప్పుడు పడవలోని వ్యక్తి ప్రవాహ సౌందర్యాన్ని వీక్షించి ఆనందించగలడు. అదే పడవ సుడిగుండాల్లో చిక్కినప్పుడు సౌందర్య మంతమైన ఆవాతావరణమే భయంగొలిపేదిగా కనిపిస్తుంది. జీవితం కూడా ఒక ప్రవాహం వంటిదే. కష్టాల సుడిగుండాల్లో చిక్కిన వ్యక్తి ధైర్యంగా నిలిస్తే విజయుడౌతాడు. నమ్మిన ఆశయాలకూ విశ్వాసాలకూ వ్యతిరేకంగా జరుగుతున్న వాసవంలో తన జీవితానికి లోకానికి సమన్వయం సాధించుకోవడానికి నేర్పుకావాలి. ఓర్పుకావాలి. సంతృప్తిని ఆలంబనగా చేసుకునేవారు కొందరైతే అదృష్టాన్ని నమ్మే వాళ్ల కొందరు. జీవితం ఒక సంఘర్షణగా సాగుతున్నా నిబ్బరంగా ఉండగలిగే వాళ్ల జయం అతడు.

పై దృష్టితో మాబాబు నవలానాయకుని జీవితంలోని ప్రధాన మజిలీల్ని ఆయా సందర్భాల్లో వెల్లడయ్యే అతని వ్యక్తిత్వాన్ని పరిశీలించిచితే ఆపాత్ర ఔన్నత్యం రచయిత ప్రతిభ గుర్తించవచ్చు.

మొదటిమజిలీ:-

పుట్టకముందే తల్లిదండ్రుల్ని కోల్పోయిన దురదృష్టవంతుడు పుట్టిన నక్షత్రం మూలంగా ఆదరించబూనుకున్న మేనమామనూ కోల్పోయి దురదృష్ట జాతకుడయ్యాడు. ఆదశలో "నువ్వు గింజంత ప్రాణం మిగిలే రోజులున్నవి గనుక కూ మేనమామ పోయినప్పుడు ఆయన దినవారాలకు 'మా పినతల్లి నన్ను తీసుకుపోయింది'' అని చెప్పడం ద్వారా తనబాల్యం ఎంతటి దీనావస్థతో ప్రారంభమైందో తెలియజేశాడు. అక్కడి అతని పిన్నిగారింట్లో నాకు ఉగ్గుపోసే దిక్కులేదు రోజూ నీళ్ళుపోసేది. కానూ లేదు. వారానికోరోజున ఎప్పుడో మాపినతల్లి యెవళ్ళూ చూడకుండా యిన్ని నీళ్ళు కాచిపోసేదట. నా కాముదంలేదని మాపినతల్లి ఎప్పుడూ అనేదికాదు. అంటే శాపనార్థాలు బయటపడేవి. నాకు పాలులేవు. సాలెహామమ్మ నాకు పొద్దున్నా సాయంత్రం పాలిచ్చి పోతూ ఉండేదట. దానికొడుకు పదల్లగా దాని పిల్లలకూ నాకూ చాలినన్ని పాలు తగంటుండేదట. నేనట్లాగే వేపకాయల్లే రెండేళ్ళు వచ్చేదాకా బ్రతికా: నాకు రోగము రొష్టు ఎప్పుడూ రాలేదు.

[illegible] ... జీవితంలో [illegible] ...

[illegible] ప్రపంచానికి [illegible] కొంచెం [illegible] పెరిగే వయసుతోపాటుగా [illegible] కనబడ[illegible] [illegible] దాగిన దినకరు[illegible] వ్యక్తిత్వం [illegible] ఇస్తుంది. [illegible] ఏడేళ్ళ వయసులో [illegible] [illegible] సంప్రదాయబద్ధమైన [illegible] కనిపించి [illegible] నమ్మకున్న [illegible] ప్రాపిస్తున్న [illegible] గూడా [illegible]

తర్వాత [illegible] కాపు [illegible] చేరుకోవడం [illegible] ప్రధానమైన మలుపు [illegible].

రెండవ మజిలీ:-

[illegible] ... జీవితంలో ఎదైనా సాధించాలి [illegible] కొంత [illegible] ...

[illegible] పెద్ద కొడుకుగా మారడంతో [illegible] జీవిత [illegible] ... పెద్దరికం [illegible] ... [illegible] ఇప్పుని [illegible].

[illegible] చూస్తే [illegible] కనిపిస్తుంది. [illegible] శారీరక [illegible] సంభవించే [illegible] [illegible] మానసిక [illegible] నేడూ [illegible] కృతజ్ఞతా [illegible] భార్య [illegible] ... పెద్దకొడుకు [illegible] ... తుదకాయి [illegible] చూప వలసిన స్థితి [illegible] ... కూర్చొని [illegible] తీసుకోవా [illegible] పిల్లలు [illegible] అంటే మా [illegible] ఇంట్లో పెత్తనం [illegible] చెప్పిన [illegible] ఆ ఇంట్లో ఉండడి [illegible] ... వద్దం [illegible] మా [illegible] అంటున్న మోడేళ్ళ [illegible] చక్రం [illegible] రెట్టింపై గిర్రున తిరిగిపోయిం[illegible] [illegible] వసుపతు[illegible] ... [illegible] భార్య [illegible] ...

మాకు ఆ ఇంటికి సర్వాధి[illegible] [illegible]కారంతో మన వాడు పక్క రోడ్డు పట్టాక ఊరు వదలి వెళ్ళి పోతుండగా [illegible] పత్రిక పైన స్క్రీన్‌లో తన కనిపించిన తల్లిని చూసుకోలేకపోయాడు అపర (పిన్నమ్మ) [illegible] ఒక్క రోజే [illegible] ఏర్పడ్డ బంధం తల్లి [illegible] [illegible] తర్వాత [illegible] బాబుగారి కూతుర్ని చేసుకోలేదు. [illegible] కృతజ్ఞత తీర్చుకునే [illegible] యధాశక్తి తోడ్పడ్డాడు ఒకరోజు [illegible] బయలుదేరి వెళుతూ పాము [illegible] తప్పిం చుకొని [illegible] పుట్టినప్పుడే [illegible]వాడు) వాడు చేసుకున్నాడు [illegible]త్త ([illegible] త్త [illegible] [illegible]) వాడు [illegible] [illegible] మరోమలుపు [illegible]

మూడవ మజిలీ:_

[illegible] జీవితం ఒకచోట [illegible] [illegible] తోనే [illegible]

[illegible] భాగ్యంలిస్తే [illegible] [illegible] కొత్త [illegible] హస్తూ జీవి[illegible] సాఫీగా నడిపించుకొస్తు న్నాడు [illegible] మేనత్త [illegible] కనుమూయడం మరదలికి [illegible] చదువు చెప్పడం [illegible] స్థితిలో [illegible] పిల్లల్ని తనింటికి తీసుకురావడం [illegible] పెళ్ళి [illegible] [illegible] [illegible] [illegible] పంపించడం [illegible] [illegible] తున్నట్లనిపిస్తుంది.

ఏ సంఘటనైనా [illegible] జీవితంలో [illegible] కానీ ఉన్న [illegible] జరి[illegible]. ఆ సంఘటన లేక [illegible] [illegible] ఆ సంఘట నలు జరిగి [illegible] [illegible] సహజం [illegible] [illegible] [illegible] ఆశించాడు. మేనత్త [illegible] రెండు మూడుసార్లు [illegible] [illegible] కోసం ప్రయత్నించి [illegible] లేదు. ఐతే [illegible] [illegible] కూడా [illegible] పెద్దవేమి కాకపోవడం [illegible] [illegible] అల్లుణ్ణనే [illegible] మా అత్త రెండు మూడుసార్లు [illegible] పెట్టిస్తా [illegible] [illegible] [illegible] ఒకళ్ళకి [illegible] [illegible] ఏమిటో జరుగుతూ వచ్చింది [illegible] మాఘమాసం వస్తే పురోహితుణ్ణి పిలి[illegible] పెట్టమంది. [illegible]నే యాభై రూపా [illegible] [illegible] చేసే పాడిగేదె ఒకటి చని పోయింది' అటు [illegible] [illegible] [illegible] అటు [illegible] పెద్ద[illegible] [illegible] [illegible] ప్పుడూ ఇట్లాంటి [illegible] [illegible] వచ్చి [illegible]డ్డాయి. ఈ [illegible] [illegible]నికి [illegible] [illegible] [illegible] [illegible] [illegible]త్తును [illegible] [illegible].

'ఒకరోజు [illegible] [illegible]వచ్చింది. మా [illegible] [illegible] అందరికీ [illegible] [illegible] మా అత్తగూడా పిల్లల్ని [illegible]కరంగా [illegible] నేను [illegible] [illegible] [illegible] మా మరదలు [illegible] చూడ టానికి. పెద్దమనిషి అయినా పిల్లల్లే [illegible] కలంకారీ చీరకట్టుకొని [illegible] [illegible] తొడుక్కొని తల్లో పూలు పెట్టుకు వస్తోంది. నేను హఠాత్తుగా చూసి యెవరో అనుకొన్నాను [illegible] చూస్తే మరదలు 'ఏ. [illegible]గా ఉన్నావే' అన్నాను [illegible] యెద్దుకు [illegible] చేస్తున్నాను నేను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యెద్దు [illegible] [illegible] ఆ [illegible] [illegible]....'

ఈ విధంగా కథానాయకుని పెళ్ళికి ఆది నుంచీ అడ్డంకులు వస్తూనే ఉన్నాయి. ఇక పిల్లలందరి గుంటూరులో చదువు బాగోగుల్ని చూసి వస్తూంటాడు. ఒకసారి వాళ్ల బావమరిది ఉత్తరం వ్రాశాడు 'త్వరగా బయలుదేరి రమ్మ'ని. అతని ఉత్తరం చూసి గుంటూరు వెళ్ళిన కథానాయకుడు బావమరిది నోట విన్న మాటలకు నిలువునా కృంగిపోతాడు. అది అతని మరదలికి మా బాబు పెద్ద కుమారుడైన స్వామికి గల సంబంధం విషయం. ఎన్ని ఎదురుదెబ్బలో్న తట్టుకొని బండబారిన అతని హృదయం కూడా ఆ విషయాన్ని అంతత్వరగా జీర్ణం చేసుకోలేక పోయింది. మరదల్ని చదువుమానిపించి హుటాహుటిన ఇంటికి తీసుకొచ్చాడు. ఇంటికైతే తీసుకొచ్చాడు. కానీ అతనిలో ఆచివరకెన్నడూలేని మానసిక సంఘర్షణ చెలరేగింది. ఆ సంఘర్షణ అతన్ని అనుక్షణం కాల్చివేసేది. తిండి తిననిచ్చేది కాదు. నిద్రపోనిచ్చేది కాదు. ఐనా కూడా ఆ కరుకు హృదయం దాన్ని తట్టుకోగలిగింది. తన తమ్ముడికి మరదలికి తను స్వయంగా పూనుకొని పెళ్ళి చేయడం ఆ హృదయ ఔన్నత్యాన్ని చాటుతుందన్నది నిర్వివాదాంశం. అక్కణ్ణుంచి వ్యక్తిలో అచివరకెన్నడూ లేని నిర్లిప్తత కనిపిస్తుంది. ఐతే తమ్ముడు గుంటూరులో రైలు ప్రమాదంలో మరణించడం తనను కాదన్న మరదలు తను పెళ్ళి చేసిన మరదలు తన కళ్ళముందే విధవగా బ్రతకవలసి రావడం కూడా అతనిలో నిర్లిప్తత పెరగడానికి కారణాలయ్యాయి. తన కష్టాలకేకాదు. తనవాళ్ళ కష్టాలకు కూడా అంతేగాఢంగా స్పందించే మనస్తత్వం కథానాయకుని జన్మలక్షణమై భాసించింది. కాగా మరదలి కొడుకుతో ఆడుకొంటూ జీవిత సుఖానికి దూరమై 'తాతయ్య'గా మారి మళ్ళీ ఆకుటుంబానికి తనే పెద్ద దిక్కుగా నిలవడం కేవలం అతనికిమాత్రమే చెల్లిందంటే అతిశయోక్తి కాదేమో!

మాబాబు నవలలోని చివరి ఘట్టాల్లో మనకు విశ్వనాథ మార్గం కనిపిస్తుంది. కథానాయకుని తమ్ముడి మరణం ద్వారా రచయిత ఏంచెప్పదలచుకున్నదీ మనకు బోధపడుతుంది. అది 'మేలు చేసే వాడికి కీడుతలపెడితే నష్టం తప్పదు' అని తనకు తెలిసో తెలియకో కథానాయకుని మనసును పలుమార్లు గాయపరచడం ద్వారా అతని మరదలు అకాల వైధవ్యాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. దానిని కథానాయకుడు ఏకోశానా కోరుకోలేదన్నది నిజం. మలినం అంటని మనస్సుతో అతను ఎంతో ఎత్తున నిలిచి కనిపిస్తాడు. తన పలు నవలల్లోలాగే విశ్వనాథ ఈనవలలో కూడా విలువల పరిరక్షణ కనిపిస్తుంది.

సృష్టిలోకెల్లా అతిఖరీదైన వస్తువు కృతజ్ఞత. దాన్ని కొనుక్కోవాలంటే జీవితాన్నే ధారపోయాలి. జీవితాన్ని కృతజ్ఞతకు ధారపోసే వ్యక్తికి భౌతిక జీవితం ఉండదు. కృతజ్ఞత నెరపడంకోసం జీవిస్తే జీవితానికి ఏ విలువా ఉండదు. ఈ పరిస్థితుల్లో కృతజ్ఞతకు విలువనీయని జీవితం తాత్కాలికంకాగా కృతజ్ఞత కోసం ధారపోయబడ్డ జీవితం శాశ్వతకీర్తిని సంపాదించుకొంటుంది. కృతజ్ఞతకు పట్టం కట్టడం ద్వారా మాబాబు నవల కాలాతీతమైన జీవితాన్ని పొంది చిరంజీవియై వెలుగొందుతున్నది.

సరస్వతి మహల్ కోహెడ–505 473
కరీంనగర్ జిల్లా.

పుస్తక సమీక్ష

తెలుగులో దేశిచ్ఛందస్సు ప్రారంభ వికాసములు

ఇది నరసయ్యగారు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి p.h.డి పట్టాకై వ్రాసిన సిద్ధాంత గ్రంథం. పరిశోధన ఒక కష్టసాధ్యమైన అంశం. సాహిత్య పరిశోధన మరీ కష్టం. ఛందస్సు గూర్చి అందులో దేశి ఛందస్సు గూర్చి పరిశోధన చేయడమనేది సామాన్యవిషయం కాదు. పరిశోధన చేయదలచిన వారికి పరిశోధించ దలచిన అంశంమీద సరైన అవగాహన, ప్రతిభా పాండిత్యాలు, బహు గ్రంథ పరిశీలన, ఓర్పు నేర్పు ఉండాలి

పైన పేర్కొన్న అన్ని అంశాలపై అధికారం ఉన్న విద్వాంసులు సంగనభట్ల నరసయ్యగారు. వీరు ధర్మపురిలోని సంస్కృతాంధ్ర కళాశాలకు ప్రిన్సిపాలుగా ఉన్నారు. నరసయ్యగారు. ఎన్నుకొన్న విషయం తెలుగులో దేశిచ్ఛందస్సు. ఇది కేవలం పాటలూ పదాలే కావు. జాతులు, ఉపజాతులైన కంద, గీత, సీస పద్యాలు. ద్విపద, రగడలు. అక్కర, తరువోజ మొదలైన వన్నీ దేశిచ్ఛందస్సులో సంబంధించినవే. కనుక నరసయ్యగారు ఈ అన్ని విధాలైన ఛందస్సులను కూలంకషంగా పరిశోధించి, పరిశీలించి ఈ ఉద్గ్రంథాన్ని రచించారు.

ప్రాస్తావిక, అనే మొదటి అధ్యాయంలో 'లయ'ను గూర్చి చాలా విపులంగా చర్చించారు. లయ అత్యంత ప్రాచీనమైనది. ప్రకృతిలో అంతర్లీనమైనది. మానవుని ఉచ్ఛ్వాస నిశ్వాసములు లయాత్మకములు. సూర్యచంద్రోదయాదులు, ఋతువుల కాలముల గమనాగమనములు. కోయిలల కుహూకుహూరావములు, సముద్రతరంగ తాకిళ్ళు, గమనములందలి హావభావములు అన్నియు లయబద్ధములే.

రచన సంగనభట్ల నరసయ్య
వెల రూ. 120–00
ప్రతులకు–శ్రీమతి సం. నభట్ల సీతాలక్ష్మి
ఇం.నెం. 11-137. బ్రాహ్మణవీధి
ధర్మపురి (పో) 505 425
కరీంనగర్ జిల్లా (ఆం. ప్ర.)
క్వాలిటీ పబ్లిషర్స్
రామమందిరం వీధి విజయవాడ–2

లయను గూర్చి రచయిత తెలిపిన ఈ వివరణ రచయిత పరిశీలన పటిమను వెల్లడిస్తున్నది.

"ఛందశ్శాస్త్రము అత్యంత ప్రాచీనమైన దగుట చేతను, వేదము ఛందోబద్ధమగుటచేతను, ఛందశ్శబ్దమునకు విస్తృతమైన విలక్షణమైన అర్థ పుష్టియున్నది.'' అంటూ ఛందోనిరుక్త అనే అధ్యాయంలో తెలిపారు రచయిత ''ఛందస్'' అనే సంస్కృత పదమునకున్ను, 'స్కందో' అనే

లాటిన్ పదమునకున్న సంబంధమున్నది'' అంటారు.

'ఛందస్సు యొక్క అపౌర్వాపము' అనే అధ్యాయంలో ఛందస్సు వేదాలనుండి ఆవిర్భవించిందని నరసయ్యగారు సప్రమాణంగా నిరూపించారు. ఇందుకు మధుచ్ఛందుడు అగ్నిని గూర్చి గానం చేసిన. ''అగ్నిమీళే పురోహితమ్'' అనే ఋగ్వేదమంత్రాన్ని ఉదహరించారు. 'ఛంద ఆహ్లాదనే' అనే వ్యుత్పత్తివల్ల ఛందస్సు కవితకు ఆహ్లాదాన్ని కలిగిస్తుందేకాని ఆటంకాన్ని కలిగించదనే విషయాన్ని రచయిత చక్కగా వివరించారు.

ఐదవ అధ్యాయంలో 'యతి' విపులంగా చర్చించబడినది. పద్యానికే కాక పాటకు కూడా యతి అవసరమని తెలుపబడినది. సంస్కృత శ్లోకానికీ తెలుగు పద్యానికీ యతి విషయంలోగల భేదాన్ని రచయిత విశదం చేశారు. ఇంతే కాక యతి ప్రాసల విషయంలో నరసయ్యగారి వివరించిన తీరు వారి ప్రజ్ఞకూ, పరిశీలనకూ నికషోపలంగా ఉన్నది. ఇందుకు ఈ క్రింది పంక్తులు ఉదాహరణగా చూపవచ్చు.

''యతి విచ్ఛేద రూపమున లేకున్నచో పఠిత అర్థవశముననో లేక ఉచ్ఛ్వాస బలము లుప్తమైనపుడో తన ఇచ్ఛను సారము పాదమును భాగించును. కాని అట్టి వాగ్విరామము నియతముకానిదై వివిధ రీతులసాగి కాల ప్రమాణమును ధిక్కరించును. అట్టియెడ ఛందస్సౌందర్యము లుప్తమగును'' ప్రాజ్ఞన్నయ్య యుగంలోని దేశిఛందస్సులైన సీస, గీత, కంద పద్యాలు రగడ మొదలైన వాటిని గూర్చి నరసయ్యగారు వెల్లడించిన అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయి. ఈ విషయంలో రచయిత అనేక శాసనాలను పరిశీలించి. వాటిలోని ఛందో విషయాలను ఎంతో ప్రతిభావంతంగా విశ్లేషించి వివరించారు.

కందపద్యాన్ని నిర్వచించిన తీరు విలక్షణంగా ఉంది. ప్రాకృతంలోని గాథకు సంస్కృతంలోని ఆర్యాగీతికి కందపద్యానికి దగ్గర సంబంధమున్నదని చక్కగా నిరూపించబడినది. ఇందుకు ప్రాకృత ఛందోలక్షణాన్నీ, సంస్కృత ఛందోలక్షణాన్నీ ప్రమాణంగా చూపారు నరసయ్యగారు. ఈలాగే ద్విపదలక్షణాన్నీ, అక్షర లక్షణాన్నీ కూడా సప్రమాణంగా నిరూపించారు. అచ్చంగా దేశి ఛందంగా పరిగణింపబడే రగడలను వివరించడంలో డాక్టర్ సంగినభట్ల ఎంతో నేర్పు గనబరిచారు. చిత్రకవిత్వంలో కూడా దేశిఛందస్సు ప్రయోగించబడిన వైనాన్ని రచయిత నిరూపించారు.

ఆధునికకాలంలో దేశీరీతిలో వెలసిన గేయంలోని ఛందోవిశేషాలు సంగ్రహంగానే తెలుపబడినవి.

డా. నరసయ్యగారు గ్రంథాన్ని ముగిస్తూ సింహావలోకనం శీర్షికతో ఈ విధంగా తెలిపారు.

''లాక్షణికుల చేతిలో దేశిచ్ఛందములు తమధ్యేయమును వీడి వింత రూపము సంతరించుకొన్న విధము ద్విగుణీకృత ప్రయుక్తములైన దేశిచ్ఛందములను నైజము కవులు మార్గ సంప్రదాయాను సంధానము చేసిన విధానము, తెలుగు సాహిత్యములో వివిధ దేశిచ్ఛందములు తమ స్థానము స్థిరపరచుకొన్న వైనము కాలగర్భములో జారిపోయిన దేశిచ్ఛందో క్రమము ఈ గ్రంథమున అవతరణ వికాసము లన్న పేర కాలక్రమ గత విధానముతో సహా లాక్షణిక ప్రయోగ సాయమున విపులముగా చర్చింపబడినది.

ఈ మాటలు రచయిత పరిశ్రమను, పరిశోధనను ప్రకటిస్తున్నాయి. ఇలాంటి పరిశోధన గ్రంథాన్ని రచించిన నరసయ్యగారిని అభినందిస్తున్నాను.

ఈ గ్రంథాన్ని, గ్రంథ విషయాన్ని, గ్రంథకర్త కృషిని ప్రశంసిస్తూ ప్రముఖ ఛందో సాహిత్య ప్రవీణులైన డా. కోవెల సంపత్కుమారాచార్యులుగారు, ప్రముఖ భాషావేత్త ఆచార్య చేకూరి రామారావుగారు పీఠికలు సంతరించి గ్రంథానికి శోభను చేకూర్చారు

—వేముగంటి

కోయిలాలాపంలో ఆర్తనాదాలు

శ్రీ చాట్ల రవీంద్రసాగర్ కావ్యవస్తువులో వైవిధ్యం ఉన్నది: దళితుల వెతలు రైతుజీవితం మహిళల కష్టాలు నిరుద్యోగుల బాధలు ఎన్నికలలో జరుగుతున్న అవకతవకలు ఉన్నాయి. పాఠకులను ఆలోచింపజేసే సమస్యలను శ్రీ రవీంద్రసాగర్ తన రీతిలో వ్యాఖ్యానించారు.

కోయిలను తన పల్లెకు ఆహ్వానిస్తూ శ్రీరవీంద్రసాగర్ మాపల్లెకు పోదాం/మైలపోకుతుందని/సందేహించకు/మాలామాదిగల్లో మైలున్నది/ఎకసెక్కెమున్నదో కనిపిస్తే చూపించు అని హెచ్చరించారు. "ఊరికి దూరంగా ప్రేతాల కొట్టంలా" దళితుల నివాసాలుండటాన్ని యీయన అన్వేషించారు. "అగ్రవర్ణాలలో కూరహంతారులు/అధికార ... /... కలిసికేసి దామన్లో!'' ... చూచి "ఆమని కోయిలా పాడు, ఏకాని పాడకావే పాడు/ఇకనైనా కొత్త ... పాడు" అనేకవి వాక్కు నిశితమైనది.

'కోయిలా ఓ కోయిలా' సంపుటిలో ... రైతు ... కోటీకారీలో; ... రవీంద్రసాగర్ ... భావనను ... వెల్లడిస్తున్నారు. కవిత్వ ... కవనలు కూడ యీ సంపుటిలో ఉన్నాయి. ... మాట

కావ్యసంపుటి : కోయిలా ఓ కోయిలా:
కవి: చాట్ల రవీంద్రసాగర్:
ప్రచురణకు: శ్రీమతి చాట్ల రవీంద్రసాగర్; రావినూతల వయా: మేదరమెట్ల ప్రకాశం జిల్లా-511213:
పేజీలు:52; వెల:12/-]

లలో ఏదో ఒక భావాన్ని చెప్పేసేయడం యీ కవి అలవరచుకున్నట్లుంది. అందువల్ల కొన్ని అభ్యుదయ భావాలు వాచ్యోక్తిన్యాసంలాగ ఉన్నాయి.

శ్రీ రవీంద్రసాగర్ కొత్తకవుల ... సమున్నత స్థానాన్ని పొందటానికి అధునిక కవుల కవితా శిల్పాన్ని అధ్యయనం చేసి అలవరచుకోవలసిన అవసరం ఉన్నది. ఉత్తమ భావాలను తగిన కవితా శిల్పంతో వెలువరించినప్పుడే వాటికి సార్థకత

సమాజంలో మార్పును కోరేవారు చదవవలసిన కావ్యసంపుటి కోయిలా ఓ కోయిలా.

కె. రామమోహనరాయ్

[illegible]

హిందీ ప్రమాణ పత్ర వితరణోత్సవము
సూర్యాపేట

భారత దేశంలో హిందీ భాషకు ఎనలేని ప్రాధాన్యత ఉన్నదని, వివిధ ప్రాంతాల ప్రజల సమైక్యత పెంచే శక్తి హిందీకి ఉన్నదని, జాతీయ భాషైన హిందీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం బాగా శ్రద్ధ తీసుకొంటున్నదని హిందీ ప్రేమీ మండలి ఉపాధ్యక్షులు, కోయాక్సిల్ ... శ్రీ బి. గంగాధరరావు చెప్పినారు. 25-6-93 ఉదయం సెయింట్ జోసెఫ్ ... పాఠశాలలో జరిగిన హిందీ ప్రమాణ పత్ర వితరణోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్తీర్ణులైన ... ప్రమాణ పత్రములను విద్యార్థులకు బహూకరించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రొఫెసర్ యస్. జ్ఞానేశ్వర్‌గారు విద్యార్థులలో జాతీయ భాషా ప్రేమను అభినందిస్తూ పదవ తరగతి విద్యార్థులు ప్రథమ శ్రేణి పొందుటకు హిందీ మార్కులు బాగా సహాయ పడుతున్నాయని, ఇందుకు కారణము దక్షిణ భారత హిందీ ప్రచారసభ ... వారి హిందీ పరీక్షలు వ్రాయించడమే అని చెప్పినారు. 1989 ఫిబ్రవరి నుండి తమ స్కూలు హిందీ పరీక్షా కేంద్రముగా ఉన్నదని ప్రస్తుతము పదవ క్లాస్ నడుస్తున్నదని చెప్పినారు.

ఈ సందర్భంగా ... మాట్లాడుతూ ... విద్యార్థులకు హిందీ ప్రేమీ మండలి ... బహుమతులు కూడా అందజేసినారు ... హిందీ ... శ్రీ ఎం. వెంకట రెడ్డి ... సమర్పణతో సభ ముగిసినది.

హిందీ ప్రమాణ పత్ర వితరణోత్సవము
అనంతపురం

అనంతపుర పట్టణ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యములో శ్రీ సాయిబాబా హైస్కూల్ జూనియర్ కాలేజి ప్రాంగణము నందు 27-6-93న ... దక్షిణ భారత హిందీ ప్రచార సభ, హైదరాబాద్ ... ప్రమాణ పత్ర వితరణోత్సవము జరుపబడినది.

శ్రీ వై. ఎస్. ఎన్. రెడ్డిగారి ప్రార్థనాంతరము ... మండలి కార్యదర్శి శ్రీ యస్. ... మహబూబ్ ... గారు అతిథులకు స్వాగతము పలుకుతూ, తమ ... నుండి నిర్వహించిన మండలి కార్యకలాపములను, ప్రగతిని వివరించిరి.

సభకు అధ్యక్షత వహించిన హిందీ ప్రచారక్ శ్రీ ... భాషాభూషణ్‌గారు జాతీయ భాషా విశిష్టతను వివరించి, విద్యార్థులందరు హిందీ నేర్చుకొని జాతీయ సమైక్యతను కాపాడవలెనని కోరిరి.

ప్రముఖ హిందీ ప్రచారకులు శ్రీ ఎ.వి. శివా శంకర్ గారు దక్షిణ భారత హిందీ ప్రచార సభ (మద్రాసు) స్థాపించి 75 సం. పూర్తి కావస్తున్న శుభసందర్భంలో 1994 సం.లో జరుపవలెనని హిందీ అభ్యాసాత్మక పరీక్షలు 'హిందీ మౌఖిక పరీక్ష' ప్రచారకార్యక్రమమును వివరిస్తూ హిందీ ప్రచారకులందరు యథాశక్తి కృషి చేయవలెనని ప్రార్థించిరి

హిందీ ప్రచారకులు శ్రీ కత్తి నారాయణరెడ్డి గారు హిందీ పరీక్ష ప్రాముఖ్యతను వివరిస్తూ, విజేతలైన విద్యార్థులకు ప్రమాణ పత్రములను బహూకరించిరి. శ్రీ యస్. రామకృష్ణారెడ్డి గారిచే వందన సమర్పణ తర్వాత జాతీయ గీతముతో సభ ముగిసెను.

హిందీ ప్రమాణ పత్ర వితరణోత్సవము కొంతేరు

ది 21-6-1993 న కొంతేరు జడ్.పి. హైస్కూలు నందు ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. సుబ్రహ్మణ్యం, బి.ఎస్.సి., యం.ఎ., యం.ఇ.డి. అధ్యక్షతన హిందీ ప్రమాణ పత్ర వితరణోత్సవము జరిగినది. హిందీ ప్రచారకులు శ్రీ సి.హెచ్. సత్యం యమ్.ఎ. మాట్లాడుతూ హిందీ ప్రచారమునకు సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించినందుకు శ్రీ ప్రధానోపాధ్యాయుల వారికి, ఇతర ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతూ హిందీలో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు మాత్రమే 7, 10 తరగతులలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై స్కాలర్ షిప్ పొందగలుగుచున్నారని తెలియజేసిరి

ప్రధానోపాధ్యాయులు వారు హిందీ యొక్క ప్రాముఖ్యతను వివరించిరి ఉత్తీర్ణులైన విద్యార్థులకు హిందీ ప్రమాణ పత్రములు అందజేసిరి.

శ్రీ జి. రామలింగేశ్వరరావు, హిందీ పండిట్ గారి వందన సమర్పణతో సభ ముగిసినది.



[illegible]

తెలుగు సాహిత్య మాసపత్రిక

ప్రకటన రేట్లు

[illegible]

[illegible]	రూ.	[illegible]
[illegible]	రూ.	[illegible]
[illegible]	రూ.	500.00
[illegible]	రూ.	[illegible]
[illegible]	రూ.	[illegible]

[illegible]

కార్యాలయం:
దక్షిణ భారత హిందీ ప్రచార సభ-(ఆంధ్ర)
ఖైరతాబాదు · హైదరాబాదు-500 004
ఫోన్-36866

Edited Printed and Published by [illegible] Sankara Sastry on behalf of the D. B. Hindi-Prachar Sabha-Andhra Khairatabad Hyderabad-500 004.